# తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 260 | జూలై 25, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## కేంద్ర ప్రభుత్వం వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం నిరసన

- ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం.
- కేంద్రం తెలంగాణ హక్కులకు భంగం కలిగించింది.
- నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసింది
- – సీఎం రేవంత్ రెడ్డి
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...



### హైదరాబాద్

ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశ అభివృద్ధికి బాటలు వేశారు.వారి స్ఫూర్తితో ఇందిరాగాంధీ ఎన్నో సరళీకృత విధానాలను తీసుకొచ్చారు.దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్నారు.ఆ తరువాత సోనియాగాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేశారు.తెలంగాణ అభివృద్ధికి కావాల్సినవన్నీ విభజన చట్టంలో పొందుపరిచి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు.విభజన హామీలు అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది.రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే కేంద్ర పెద్దలను కలిసి మా విజ్ఞప్తులు ఇచ్చాము.ఎవరి దయా దాక్షిన్యాలతో నాకు ముఖ్యమంత్రి పదవి రాలేదు..ఎవరినో పెద్దన్న అంటే నాకు ఈ పదవి రాలేదు.రాష్ట్ర ప్రయోజనాల కోసం మూడు సార్లు ప్రధానిని కలిసా.. 18సార్లు కేంద్ర మంత్రులను కలిసాం..తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసాం. ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే కలిసాం తప్ప.. ఎవరి దగ్గరో వంగిపోవడానికో.. లొంగిపోవడానికో కాదు.తెలంగాణపై కేంద్రానిది వివక్ష మాత్రమే కాదు.. కక్ష పూరిత వైఖరి.కొంతమంది త్యాగాలు చేశామని చెప్పుకుంటున్నారు... ఎమ్మెల్యే కాకుండానే కొందరికి మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ అని వాళ్ళు గుర్తుంచుకోవాలి.తెలంగాణ ఒక రూపాయి పన్ను చెల్లిస్తే తెలంగాణకు కేంద్రం ఇచ్చేది 43 పైసలే.. బీహార్ కు రూ.7.26 పైసలు.తెలంగాణ నుంచి 3లక్షల కోట్లకుపైగా పన్నుల రూపంలో ఇస్తే... కేంద్రం రాష్ట్రానికి ఇచ్చేది 1లక్షా 68వేల కోట్లు మాత్రమే..మన హక్కులు మనకు ఇవ్వకపోవడం వల్లే ఈ అంశంపై సభలో చర్చించాల్సిన పరిస్థితి. అయిదు దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్నది ఎంత? దక్షిణాది రాష్ట్రాలు పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్నది రూ.22లక్షల 26 వేల కోట్లు.కేంద్రం ఐదు రాష్ట్రాలకు తిరిగి ఇచ్చేది రూ.6లక్షల 42వేల కోట్లు మాత్రమే.యూపీ పన్నుల రూపంలో కేంద్రానికి ఇచ్చేది రూ.3 లక్షల 41వేల కోట్లు మాత్రమే..కానీ యూపీకి కేంద్రం తిరిగి ఇచ్చేది రూ.6 లక్షల 91వేల కోట్లు.ఐదు రాష్ట్రాలకు ఇచ్చిన నిధుల కంటే యూపీకి చెల్లించేది ఎక్కువ.. ఇదీ కేంద్రం వివక్ష. దేశం 5ట్రిలియన్ ఎకానమీ సాధించాలంటే [illegible] చెప్పాం.మూసీ అభివృద్ధికి, మెట్రో విస్తరణకు, ఫార్మా అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరాం.ఐఐఎం, సైనిక్ స్కూల్ ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదు.సభలో పార్టీలు, వ్యక్తుల ప్రయోజనాల కోసమే కొంతమంది మాట్లాడటం శోచనీయం.అందరం ఏకతాటిపై ఉ [illegible] కాదు..రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన వాటా దక్కడంలేదు.కేంద్రంపై ఒత్తిడ తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం.తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం.



## అథ్లెటిక్స్ క్రీడాకారులతో ముచ్చటించిన ప్రధాని మోడీ

**న్యూ ఢిల్లీ :**
ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఒలింపిక్స్ 2024లో పాల్గొనేందుకు పారిస్ వెళ్తోన్న భారత అథ్లెట్లతో ప్రధాని మోడీ ఈరోజు ముచ్చటించారు. జట్టులో మొత్తం 28 మంది సభ్యులుండగా గత ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ జావెలిన్ ప్లేయర్ నీరజ్ చోప్రా భారత్‌కు నాయకత్వం వహిస్తున్నారు. క్రీడా రంగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి దేశానికి గర్వకారణం కావాలని మోడీ ప్లేయర్లకు పిలుపు నిచ్చారు. మెడల్స్‌తో తిరిగి రావాలని ఆకాక్షించారు.

## సభలో నవ్వులు పూ యించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



### బిజెపి సభ్యులకు డాక్టర్ హరీష్ చిట్టీలు..

హైదరాబాద్ : హరీష్ రావు గారు ఇది మాట్లాడు..అది మాట్లాడు అని చిట్టీలు అందిస్తున్నారు అధ్యక్ష ఇదెక్కడి న్యాయం.. నేను డిప్యూటీ సీఎం కాబట్టి సీఎం గారు నాకు చిట్టీలు అందిస్తున్నారు అంటే ఒక అర్థం ఉంది..అదే హరీష్ రావు గారు %దీ=వా% సభ్యులతో పాటు డాక్టర్ హరీష్ రావు బీజేపీ సభ్యులకు చిట్టీల అందిస్తున్నారు..అనడం తో సభలో పెద్ద ఎత్తున నవ్వులు విరిశాయి...

## కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయాన్ని నిరసిస్తూ అసెంబ్లీ తీర్మానం

- తెలంగాణకు న్యాయం జరిగేలా బడ్జెట్ లో సవరణలు చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పట్ల ప్రదర్శించిన వివక్షను నిరసిస్తూ శాసనసభ తీర్మానం చేసింది. ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. కేంద్ర బడ్జెట్ లో అవసరమైన మేరకు సవరణలు చేయాలని శాసనసభ కోరింది.

**అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం:**

"డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం భారతదేశం అన్ని రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల సమీకృత సమ్మిళిత అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం బాధ్యత. ఈ ఫెడరల్ స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు వివక్ష జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇదే ధోరణి



కొనసాగించింది.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవటం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది.

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గారు, మరియు రాష్ట్ర మంత్రులు పలు దఫాలుగా ప్రధాన మంత్రిని, ఇతర కేంద్ర మంత్రులను కలిసి వివిధ విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరటంతో పాటు చట్ట ప్రకారం రావాల్సిన నిధులు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై అనేక సార్లు అభ్యర్ధనలు అందించారు.

కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల పూర్తిగా వివక్ష చూపించింది. అందుకే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోంది.ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్ కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తుంది."

## త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఆరోగ్య శ్రీ కార్డులు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ : తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులను వేర్వేరుగా త్వరలోనే జారీ చేస్తామని, రేషన్ కార్డులు కేవలం రేషన్ సరుకుల కోసం మాత్రమే ఉపయోగపడుతాయని, తెల్ల రేషన్‌కార్డులకు, ఆరోగ్య శ్రీ కార్డులకు లింక్ ఉండదని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ మండలి సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్సీమర లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆరెస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని కారణంగా చాలా మంది పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకుందని స్పష్టం చేశారు.

ంషన్, ఆరోగ్య శ్రీ పథకాలకు కొత్త అర్హతలతో వేర్వేరు కార్డులు జారీ చేయబోతున్నామని ప్రకటించారు. ఇందుకోసం త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని, అందరి సలహాలు సూచనలు తీసుకొని పేదలకు మాత్రమే దక్కేలా మంత్రి ఉపసంఘంలో నిర్ణయం తీసుకుంటామన్నారు.ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు ఏ ఫార్మాట్ లో దరఖాస్తులు తీసుకోవాలనేది కేబినెట్‌లో నిర్ణయం తీసుకోబోతున్నామని, కేబినెట్‌లో నిర్ణయించిన ఫార్మాట్ ప్రకారం ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇక కేంద్రం తెలంగాణలో 54 లక్షల మందిని బీపీఎల్ కుటుంబాల కింద చూస్తుందని, మరో 35 లక్షల పైచిలుకు మందిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, తెలంగాణాలో ప్రస్తుతం 89 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని సమాచారం ఇచ్చారు.

## రైల్వే అభివృద్ధి కోసం రూ.5,336 కోట్లు కేటాయించాం

### – కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

- **తెలంగాణ రాష్ట్రములో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గరిష్ట స్థాయిలో 2024-25 లో రూ. 5,336 కోట్ల బడ్జెట్ కేటాయింపు**




హైదరాబాద్ : గౌరవనీయులైన రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ బడ్జెట్ ముఖ్యాంశాలు పై మీడియా సమావేశం

రైల్వేలకు సంబందించిన కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను 23 జూలై 2024న పార్లమెంట్‌లో సమర్పించారు. ఈ సందర్భంగా గౌరవ కేంద్ర రైల్వేలు, సమాచార- ప్రసార , ఎలక్ట్రానిక్స్ %&% ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీ నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ముఖ్యాంశాలపై ఈరోజు అనగా జులై 24 , 2024న వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్సు నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ మరియు ఇతర సీనియర్ రైల్వే కూడా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు . గౌరవ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను భారతీయ రైల్వేలకు రూ.2,62,000 కోట్లు కేటాయించారని తెలిపారు. రైల్వేలను ప్రపంచ స్థాయికి చేర్చడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. రైల్వేలో భద్రతకు సంబంధిత కార్యకలాపాలకు అధిక మొత్తంలో రూ.1.9 లక్షల కోట్లు కేటాయించారని తెలిపారు. రైల్వే బడ్జెట్‌లోని ముఖ్యాంశాలు తెలంగాణ రాష్ట్రం: శ్రీ అశ్విని వైష్ణవ్ తెలంగాణ రాష్ట్రానికి భారీ మొత్తంలో 2024-25 సంవత్సరానికిగాను రూ.5,336 కోట్లు కేటాయించారని తెలియజేశారు. 2009-14 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ. 886 కోట్లు. 2009-14 మధ్య కాలంలో జరిగిన సగటు కేటాయింపుల కంటే ప్రస్తుత సంవత్సరం కేటాయింపులు దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉండటంతో తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు నిరంతరాయంగా పెరుగుతున్నాయని ఆయన చెప్పారు.గౌరవ మంత్రి తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టుల (కొత్త ట్రాక్‌లు) పనులు మొత్తం వ్యయం రూ . 32,946 కోట్లు కాగా తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ 100% విద్యుదీకరించబడిందని తెలియజేసారు. 2009-2014 లో కేవలం 17 కిలోమీటర్ల ట్రాక్ వేయగా గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సగటున సంవత్సరానికి 65 కిలోమీటర్ల మేర నూతన ట్రాక్ వేశామని చెప్పారు మరియు గత పదేళ్లలో 437 ఆర్ఓ బి లు , ఆర్ యూ బి లు నిర్మించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్‌లను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పునరాభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చేయనున్న 40 స్టేషన్లు: ఆదిలాబాద్, బాసర్, బేగంపేట, భద్రాచలం రోడ్, గద్వాల్, హఫీజ్ పేట, హైటెక్ సిటీ, హుప్పుగూడ, హైదరాబాద్, జడ్చర్ల, జనగాం, కాచిగూడ, కామారెడ్డి, కరీంనగర్, కాజీపేట జంక్షన్, ఖమ్మం, లింగంపల్లి, మధిర, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మలక్‌పేట్, మల్కాజ్‌గిరి జంక్షన్, మంచిర్యాల్, మెదక్, మేడ్చల్, మిర్యాలగూడ, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రామగుండం, సికింద్రాబాద్, షాద్‌నగర్, శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ, తాండూరు, ఉమ్‌దానగర్, జూకురాబాద్, వికారాబాద్, వరంగల్ , యాదాద్రి , యకుతపురా ,జహీరాబాద్

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- తెలంగాణ ప్రయోజనాలు కాపాడని బీజేపీ ఎంపీలు
- రాష్ట్ర ప్రయోజనాల కొరకు వారు రాజీనామా చేయాలి
- బడ్జెట్‌లో పేద, మధ్యతరగతి వాళ్ళను విస్మరించారు
- విభజన హామీలను నెరవేర్చని కేంద్రం
- తెలంగాణ ప్రజలు బీజేపీ కి తగిన బుద్ధి చెప్పుతారు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 24 కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని... రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించిన వారు రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారన్నారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడని బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలన్నారు. విభజన హామీల పేరుతో ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్లో నిధులు కేటాయించి తెలంగాణకు మొండి చేయి చూపారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా చితికి, చిక్కిపోయిన అలాగే విద్య, వైద్య పరంగా వెనుకబడిన జిల్లాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ మంత్రులతో అనేకసార్లు విభజన హామీలను అమలుపరచాలని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లిన నరేంద్ర మోడీ కనికరం చూపలేదన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా జాతీయ హోదా కల్పించలేదన్నారు. గతంలో దేశానికి 50 వేల కోట్లు అప్పు ఉంటే... నరేంద్ర మోడీ దేశానికి ప్రధాని అయిన తర్వాత లక్ష 30 వేల కోట్లు అప్పు చేశారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని... బడ్జెట్లో ఈజీఎస్, పేదలకు ఉపయోగపడే పథకాలలో నామమాత్రపు బడ్జెట్ కేటాయించి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సీపీఐ నాయకులు తేరాల సత్యనారాయణ,తాళ్లపెల్లి చంద్రయ్య, శ్రీమూర్తి సాయి రెడ్డి,మావురపు రాజు,గంధం రాములు,బుర్ర రాజయ్య,బైరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన డిఆర్డిఓ జయదేవ్ ఆర్య



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జులై(24) మద్దూరు మండలంలోని సలఖాపూర్ గ్రామంలో నర్సరీలను డిఆర్డిఓ జయదేవ్ ఆర్య పరిశీలించి వన మహోత్సవం క్రిమిటోరియల్ లో మొక్కలు నాటడం జరిగింది. ధర్మారం గ్రామంలో రైతు పొలంలో హార్టికల్చర్ క్రింద నాటిన మామిడి మొక్కలను పరిశీలించారు. అనతరం మండల పరిషత్ కార్యాలయంలో టీఎలు, పంచాయతి కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశం ఏర్పాటు చేసి వన మహోత్సవం కింద కేటాయించిన టార్గెట్ ప్రకారం వెంటనే మొక్కలు నాటాలని ఉపాధిహామీ 7 రిజిస్టర్ల నిర్వహణ జాబ్ కార్డులు ప్రతి వారం అప్డేట్ చేయవలనని మరియు గ్రామాలలో పామ్ ఫండ్స్, ఫిష్ పాడ్స్,రైతుల నుండి ప్రతిపాదనలు తీసుకోవాలని అన్నారు.

# జై జవాన్ జై కిసాన్ అందరికీ నమస్కార



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 24: భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం తేది :- 26/07/2024 శుక్రవారం రోజు ఉదయం 10:00 గంటలకు పరిగి అసెంబ్లీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే మాధవ రెడ్డి అన్న, వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సంజీవరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు ,మిట్ట పరమేశ్వర్ రెడ్డి అన్న ,వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా ఇంచార్జ్ మారుతి కిరణ్ అన్న, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ఎ%. ఈశ్వరప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గణపురం వెంకటన్న %+%. శ్రీనివాస్ అన్న, భారతీయ జనతా పార్టీ వివిధ మండల అధ్యక్షులు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు,కిసాన్ ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొంటున్నారు. జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గానికి తప్పకుండా ప్రతి ఒక్కరూ పాల్గొనవలసి

# ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

- గుడిపల్లి రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసిన మంత్రి
- జూపల్లి కృష్ణారావు.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 24): నాగర్ కర్నూలు జిల్లాలోని గుడిపల్లి రిజర్వాయర్ నుంచి బుధవారం కల్వకుర్తి ఎస్ఐఎస్ ఆయకట్టుకు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎస్ఐఎస్)లోని నాగర్ కర్నూల్ జిల్లాలోని గుడిపల్లిగట్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మోటార్లకు ప్రత్యేక పూజ చేసి నీటిని విడుదల చేశారు. కల్వకుర్తి ప్రాజెక్టు పరిధిలోని 3.65 లక్షల ఎకరాల ఆయకట్టులో మూడింట రెండు వంతులకు పైగా గుడిపల్లిగట్టు రిజర్వాయర్ నుంచి నీరు అందుతోంది. రిజర్వాయర్ నుంచి నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రధాన కాల్వలకు జిల్లా కలెక్టర్ బాదావత్సంతోష్,శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, మోఘ రెడ్డి లతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. 1 పంపుల ద్వారా ప్రతిరోజు 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జిల్లాలోని కల్వకుర్తి అచ్చంపేట నాగర్ కర్నూల్ నియోజకవర్గం రైతులకు వాన దేవుడి దయతో రెండు పంటలకు సాగునీరు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై వేగవంతం చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందుకు ముఖ్యమంత్రి కృత నిక్షయంతో ఉమ్మడి జిల్లాల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యేలంతా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కృష్ణమ్మకు పూలతో స్వాగతం పలికారు. జిల్లాలోని రైతంగానికి శశ్యామలంగా సాగునీరు అందాలని దేవుని ప్రార్థించారు. అంతకుముందు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమావేశమై నీటి లభ్యత విద్యుత్ వినియోగం తదితర అంశాలపై కులంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఎస్సీ సత్యనారాయణ రెడ్డి, ఈఈ రవీందర్, ఎస్విఎన్ కంపెనీ ఎండి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, (జూలై 24): బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, భవిష్యత్ నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుక సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, పార్టీ నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, చింత చందు, ఖలీల్ ఖాన్, పానుగంటి కరుణాకర్, రేణయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి పిల్లి బాలరాజు, జానీ, జిమ్ రాజు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు అన్యాయం

- కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,24 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014 లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. మూడవ విడత అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై స్పందిస్తూ తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. బీజేపీ కేంద్రం ప్రభుత్వం ఇంతలా అవమానిస్తున్నారు అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విభజన హామీ లో భాగంగా ఐటిఐఆర్ ప్రాజెక్టుతో పాటు మరెన్నో ప్రాజెక్టులు పొందుపరిచిందని అన్నారు. రాష్ట్రానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు ప్రధాన మంత్రి సంబంధిత శాఖల అధికారులను పలుమార్లు కలిసి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని ప్రాజెక్టులు మంజూరుచేయాలని అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. ప్రధానంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు మూసీ నది అభివృద్ధికి అలాగే రీజనల్ రింగ్ రోడ్ మెట్రో విస్తరణ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వరంగల్ ఎయిర్పోర్ట్ లతో పాటు రైతుల అభివృద్ధి కోసం గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వైద్యం ఆరోగ్యం విద్య ఉపాధి కల్పనలకోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన ఒక్క రూపాయి విదిలించ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను చిన్న చూపు చూస్తే బిజెపి ముక్తతెలంగాణ అనే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి పార్లమెంటు సభ్యులు ఎన్నికయ్యారని అందులో ఇద్దరు కేంద్ర మంత్రి పదవులు కూడా అనుభవిస్తున్నారని వీరంతా ఏం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తన మంత్రివర్గ సహచరులను కానీ పార్టీ శాసనసభ్యులను కానీ ప్రతిపక్ష శాసనసభ్యులను కానీ కలిసేవారు కాదని నియంతలా పరిపాలించి రాష్ట్రాన్ని దివాలా తీయించాడని దేశంలో నరేంద్ర మోడీ కూడా ఇలాంటి నియంత పాలన్నే సాగిస్తున్నాడని రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కానీ బిజెపి పార్లమెంటు సభ్యులు గానీ ప్రధానమంత్రిని కలిసి మా రాష్ట్రానికి ఈ ప్రాజెక్టుల అవసరం మా తెలంగాణ ప్రజల బాగోగుల కోసం కేంద్ర ప్రభుత్వం విధిగా నిధులు కేటాయించాలని కోరే సాహసం ఎవరికీ లేదని ప్రధానమంత్రి వీరికి సమయం కూడా ఇవ్వడం లేదని దీనికి ఉదాహరణ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని అన్నారు. ఆ పార్టీ బిజెపిలో కనుక ప్రజాస్వామ్యమే ఉండి ఉంటే రాష్ట్రం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రధానమంత్రిని ఒప్పించి నిధులు తెచ్చేవారని అన్నారు బిజెపికి తగిన బుద్ధి చెబితేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కాస సంజీవ్, తేలు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది.

- బిజెపికి తెలంగాణ ప్రజల ఓట్లు కావాలి కానీ వారి సంక్షేమం వదా..?
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 24): కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, బిజెపి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల ఓట్లు కావాలి కానీ వారి సంక్షేమం పట్టదా అని రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మోపతయ్య కేంద్ర ప్రభుత్వం తీరుపై బుధవారం ఒక ప్రకటనలో తన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, కేంద్ర మంత్రులను కలిసి మూడుసార్లు విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడం దారుణం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు ఉన్న బడ్జెట్ పై స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# మృతరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 23:చేర్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన మాచర్ల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. కాగా బుధవారం మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి కాజా మృతరాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం 50కేజీ లబియ్యం ను తనవంతుగా ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఆయనతో పాటు మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ రావు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్లపల్లి శ్రీనివాస్, ఒగ్గు మల్లేశం,ఎలుగల దుర్గయ్య, బుట్టి యాదగిరి, మాచర్ల వెంకటేశం, మాచర్ల సోమయ్య, సూరంపల్లి శ్రీనివాస్,మాచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# అంగ వైకల్య రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి జులై24 ఈరోజు బొంరస్ పేట్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వే పై ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి, ఎంఎల్ హెచ్ పీ, సూపర్ వైజర్ లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక భవనంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి వచ్చిన సిబ్బందిని ఉద్దేశించి ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యదర్శి మాట్లాడుతూ.. గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్ర స్థాయిలో ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించినట్లయితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అంగవైకల్యంతో పాటు శారీరక , మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుంది ఆమె అన్నారు. చిన్నపిల్లల్లో వైకల్యాలను గుర్తించే సిబ్బంది బాగా పని చేసినట్లయితే ఎంతోమంది పిల్లలకు మేలు చేసిన వారమవుతమని అన్నారు. బొంరస్ పేట్ ను రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందున ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని పనిచేసి ఆదర్శంగా మిగిలిపోవాలని ఆమె సూచించారు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో ఇబ్బంది పడే పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పేదరికంతో ఉండే కుటుంబాలకు ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ధి పొందుతారని ఆయన అన్నారు. చిన్న వయసులో వ్యాధిని గుర్తించినట్లయితే శస్త్ర చికిత్సల ద్వారా వైకల్య సమస్యలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. ఆశ, అంగన్వాడి వర్కర్లు సర్వే నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యుత్తు, ఫర్నిచర్ కి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతు వేదిక ఆవరణలో వన మహోత్సవంలో చెట్లను నాటారుబి. బొంరస్ పేట్,తుంకిమెట్ల, నాందాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులు,టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీరు వంటి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను పరిశీలించారుఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎం హెచ్ ఓ పల్వాన్ కుమార్, డిఐఓ బుచ్చిబాబు,డాక్టర్ రవీందర్ యాదవ్,డాక్టర్ శివరాజ్, డాక్టర్ హేమంత్ లు పాల్గొన్నారు.

# బిరాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలి.

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24): వాహనాలు సరైన కండిషన్లో ఉండేలా చూసుకోవాలని అధిక వేగంతో వెళ్ళరాదని, లోతట్టు ప్రాంతాలకు,నీరు ప్రవాహిత ప్రాంతాలకు వెళ్ళరాదని, వర్షం కురిచేటప్పుడు చెట్ల క్రింద నిల్చోరాదని,పాత ఇల్లు, కరెంట్ పోల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ను సంప్రదించాలని ప్రజలందరూ కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రజల సూచించారు.

## రామాయంపేట మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ దేవేందర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక చర్యలు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం సీజనల్ వ్యాధి పట్ల హెూటలలో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ పరిశుభ్రత పాటించని హెూటల్లో వారికి పెనాల్టీ విధించడం జరిగింది. పట్టణంలోని గాయత్రి మెస్ హెూటల్ నూర్ బ్లూ డైమండ్ బాలాజీ మహావీర్ స్వీట్స్ ఎస్ఎఫ్ ఫాస్ట్ ఫుడ్ బాలాజీ శ్రీరామ్ స్వీట్స్ లక్ష్మీ శ్రీరామ టిఫిన్,బాలాజీ స్వీట్, లక్ష్మీనరసింహ ఫాస్ట్ ఫుడ్ లలో తనిఖీ చేసి పరిశుభ్రత పాటించని వారికి పెనాల్టీ లు 13 వేల రూపాయలు విధించడం జరిగింది. వార్డు అధికారులు శ్రీనివాస్, శివరాజ్, వెంకట్ స్వామి, కర్ణాకర్, ఎల్లయ్య, రాజశేఖర్, రవీందర్, సైదయ్య ,నవీన్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండుసున్నా.

- తెలంగాణా పై కేంద్రంవివక్ష.
- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 24: ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారు. తెలంగాణ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి.కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశం తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ ని నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణ పై దయ చూపలేదన్నారు.

తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు.తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణ కు నిధులు తేవాలని కోరారు. లేకపోతే రాజీనామా చేయాలన్నారు. మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లించుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీలు అసలు ఏమి పట్టించుకుంటున్నారని తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.

## ఈనెల 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తికి రాక.

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ,



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24): ఈనెల 28న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా కొత్త తండా చౌరస్తాలో ఏర్పాటు చేసిన మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నారని. ఈనెల 28న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కల్వకుర్తి పర్యటనకు సంబంధించిన పలు ప్రాంతాలను బుధవారం నాగర్ కర్నూలు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఇందులో భాగంగా కల్వకుర్తి లోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న ఉన్న ఖాళీ స్థలంలో గ్రౌండ్లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ప్రాంగణాన్ని, హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. పోలీసు, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వసతులకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను శరవేగంగా చేపట్టి ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, కల్వకుర్తి డి.ఎస్.పి, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత వార్షికోత్సవముల

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై24 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డిపోలో. ప్రమాద రహిత వారోత్సములు 24. 07.24నుండి 30.07.24 వరకు ప్రమాద రహిత వారోత్సవములు నిర్వహించడం జరుగుతుంది ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు నారాయణఖేడ్ డిపో ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమాలు ఒక్కొక్క రోజు ఒక ప్రోగ్రాం తో వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది డిపో మేనేజర్ మల్లేశయ్యగారూ అధ్యక్ష వహించినారు ముఖ్యంగా డ్రైవర్ ట్రాఫిక్ సిగ్నల్ పాటిస్తూ ఎదురుగా వస్తున్న వాహనాలను గమనిస్తూ లిమిట్ స్పీడ్ తో డ్రైవింగ్ చేసినట్లయితే ప్రమాదాలు జరగవని డిఎం గారు తెలిపారు ముఖ్య అతిథిగా వచ్చేసిన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ గారు.వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మరియు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారికి డిపో మేనేజర్ మలేషియా గారు ఘనంగా సన్మానించడం జరిగినది మరియు అలాగే ఉత్తమ డ్రైవర్లకు సన్మానించడం జరిగినది.చైర్మన్ గారు మాట్లాడుతూ. సెల్ఫోన్ మాట్లాడకుండా ముందు చూపుతో నడిపిస్తే ఏ ప్రమాదాలు జరగవు అని చైర్మన్ గారు కొనియాడారు కమిషనర్ గారు మాట్లాడుతూ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు.రథసారథి అనగా డ్రైవర్ డ్యూటీ కి వెళ్ళిన కాడ నుండి ఇంటికి వచ్చేవరకు భార్య పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారు డ్యూటీ కి వెళ్ళేటప్పుడు భగవంతుని ప్రార్థిస్తూ డ్రైవర్ గారు వెళ్లడం జరుగుతుంది. ఉత్తమ డ్రైవర్గా బసిరెడ్డి గారికి మున్సిపల్ కమిషనర్ చైర్మన్ వైస్ చైర్మన్ డిపో మేనేజర్ ఘనంగా సన్మానించారు. మరియు మహాలక్ష్మి టికెట్ పెట్టిన కాడినుండి.ప్రతి బస్సు కలెక్షన్ బాగా వస్తుందని కమిషనర్ కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో. అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు.మెకానికల్ ఇంజనీర్ దశరథరావు ఆర్టీసీ డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిల త్రాగునీటి సమస్యలు తెలుసుకొని 70,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కంతా రెడ్డి.






తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 24: రామాయంపేట పట్టణములోని టీఎస్ డబ్ల్యూ ఆర్డిసి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు సరైన త్రాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని మెదక్ నియోజక వర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్చార్జి కంతా రెడ్డి తిరుపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి వారి సమస్యలు తెలుసుకొని ఆర్వో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు కోసం ఈరోజు కలశాల ప్రిన్సిపాల్ కి 70,000 రూపాయలు అందివ్వడం జరిగింది,అలాగే భవిష్యత్ లో కూడా విద్యార్థులకు ఏటువంటి సమస్యలు ఉన్న కూడా తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. దీనికి కాళాశాల యాజమాన్యం మరియు విద్యార్థినిలు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్ర్యమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ సరఫ్ యాదగిరి, పట్టణ అధ్యక్షులు నాగరాజు, స్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు

- కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: తెలంగాణ రాష్ట్ర బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ లో కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలిపిన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుబాష్ రెడ్డి గారు.

## విదుల్లో నిర్లక్ష్యం అవకతవకలకు పాల్పడ్డ ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్.

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ కి సంబందించిన ఓ కేసులో పట్టణ పోలీస్ స్టేషన్ కి చెందిన కానిస్టేబుళ్లు నీరుడి రాము,రవి అనే ఇద్దరు కానిస్తేబుళ్లు ఓ కేసుకు సంబందించి ఫిర్యాదు దారుడి వద్ద నుండి డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదు రాగా అట్టి ఫిర్యాదును విచారించి నిజమని తేలడంతో వారి ఇద్దరినీ బుధవారం సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. జిల్లా సిబ్బంది ఎవరు కూడా జిల్లాకు,పోలీస్ శాఖకు చెడ్డ పేరు తెచ్చేలా చేయకూడదని అలా ఎవరైనా చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన జట్టి రాఘవులు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్రెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవోలు కలిసిన వారిలో పార్టీ ఉపాధ్యక్షుడు మాసన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాజీ ఎంపిటిసి తిరుపతయ్య, ఈశ్వర్, గంగాధర్, ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మెదక్ జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24:బిజెపి జిల్లా కార్యాలయంలో మెదక్ టౌన్, మెదక్ మండల కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశంలోపాల్గొన్నవారు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎమ్మెల్యేన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్, జిల్లా నాయకుడు నాగరాజ్, లోకేష్, ముక్క సుధాకర్, వీణ, సంగీత, రాజు, రాము, సతీష్, విటలేస్, లక్ష్మణ్ గౌడ్,నరేందర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఘనంగా జరిగిన రాష్ట్రమాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలు





తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 24 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బుధవారం నాడు రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవ వేడుకలు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బారసా నాయకులు కేక్ కట్ చేసి కల్వకుంట్ల తారక రామారావుకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో బారాస పార్టీ సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి, విజయ్, టి నారాయణ రెడ్డి, సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల లక్ష్మణ్, జె నవీన్ రెడ్డి, బి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పార్లమెంట్ బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం

- 8 మంది ఎంపీలు, 2 ఇద్దరు మంత్రులు ఉన్నపటికీ కూడా న్యాయం జరగలేదు.
- మెదక్ జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకుడు కర్రే రమేష్.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేశారు.బడ్జెట్ కేటాయింపుల విషయంలో మొండి చెయ్యి చూపెట్టడం బాధాకరం. తెలంగాణ రాష్ట్ర రైతులు, రైతాంగం అంతా నేడు బాధపడుతున్న సందర్భం. నేడు తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ కి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు ఉంటే కేంద్రంతో కొట్లాడి బడ్జెట్ కేటాయింపుల విషయంలో సహకరిచేవారు. మరి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు, ఏరికోరి ఏంచుక్కున్న పార్లమెంట్ సభ్యులు 8 మంది ,మందితో 2 ఇద్దరు,కేంద్ర మంత్రులు, ఉన్నపటికీ 2024 – 2025 కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయమే జరిగింది. ఇది మన తెలంగాణ రాష్ట్ర ప్రజల,రైతుల, దురదృష్టకరం,బాధాకరం. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల లో అసలు తెలంగాణ రాష్ట్రనికి సంబంధించిన నిధుల, నియామకాల,విషయమే లేదు,ఊసే, లేదు.తెలంగాణ రాష్ట్ర బీజేపీ కూడా ఎంపీ లు కూడా తెలంగాణకు రావలసిన బడ్జెట్ విషయంలో పార్లమెంటులో ఉన్నటువంటి తెలంగాణ ఎంపీలు మాట్లాడకపోవడం బాధాకరం, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతులకు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు గమనించాలి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అది ఒక్క కేసీఆర్ సారథ్యంలోని సాధ్యం అవుతున్నది. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు గమనించాలి. ప్రజలు తలుచుంటే ప్రజాస్వామ్యం మారుతుంది. రైతులు తలచుంటే రైతు రాజ్యం, రైతు బంధు ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వ సారథ్యంలో ఇవ్వన్నీ జరుగుతాయి. ప్రజలు త్వరలోనే కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వనికి, మరియు తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల,రైతుల చేతిలో కూలిపోవడం ఖాయం వాస్తవం. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వం రావడం ఖాయం వాస్తవం.అప్పుడే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు,రైతులకు న్యాయం జరుగుతుంది.

## ""మహాలక్ష్మి"" అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జువ్వాడి నర్సింగరావు.



తెలంగాణా కెరటం : మెట్పల్లి ప్రతినిధి జూలై 24: మెట్పల్లి పట్టణంలోని ఎంతో మహిమగాంచిన "మహాలక్ష్మి" అమ్మ వారిని దర్శించికున్నారు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు....అమ్మ వారి దర్శనం చేసుకొని మీడియాతో మాట్లాడుతూ,కోరుకున్న కోర్కెలు తీర్చే అమ్మ మహాలక్ష్మి అమ్మ అని చాలా రోజుల నుండి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరిక ఉన్నప్పటికీ, ఈ రోజుతో తన కోరిక నెరవేరింది అని చెప్పారు కోరుట్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎల్లా వేళల ఉంటాయి అన్నారు....

. కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్లు పిప్పర రాజేష్,సహదేవ్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోమిడి శివకుమార్ పాల్గొన్నారు

## ఆరోపణలు వస్తే సహించేది లేదు

- హెడ్ కానిస్టేబుల్ బాలరాజ్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ. బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ మర్కుక్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం ఈరోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని పోలీస్ శాఖకు భంగం కలిగించిన ప్రతిష్ట దెబ్బతీసేలా ఉంటే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ హెచ్చరించారు.

## ఆదివాసి గిరిజనులు పోడు భూముల సమస్యలపై అసెంబ్లీలో గల మెత్తిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24): బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం నల్లమలలో తండాలను అశాస్త్రీయంగా గ్రామపంచాయతీలుగా చేయడానికి అసెంబ్లీలో లేవనెత్తారు. గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి ముబ్బడిదిబ్బడిగా తండాలను గూడాలను,గ్రామపంచాయతీలుగా చేశారని, నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా తమ ఇష్టానుసారం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు ఇప్పటి కి కూడా తండాలు,గూడాలలో గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో మౌలిక వసతులు లేవు. రోడ్లు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు, గత ప్రభుత్వం విస్మరించిందని, కాబట్టి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా విడదీసి తమ ఓటు బ్యాంకు లబ్ధి పొందడానికి మాత్రమే చేశాయని అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని, నల్లమలలో గిరిజనులు ఆదివాసులు సాగు చేసుకుంటున్నాటువంటి పోడు భూముల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి పట్టాలలో ఎవ్వరు కూడా వ్యవసాయం చేసుకోవడానికి నోచుకోవడం లేదని,సభలో ముఖ్యమంత్రి గారికి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పందించి వెంటనే తండాలు గిరిజన ప్రాంతాలు పోడు భూముల విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మంత్రి సీతక్క కు డాక్టర్ వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 24 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన గుల్లని సాయిలు గుండెపోటుతో మంగళవారం నాడు మృతి చెందారు. బీద కుటుంబం కావడంతో సాయిలు కుటుంబ సభ్యులకు పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పత్తి సంతోష్ గుప్తా 5000 రూపాయలను అంత్యక్రియల నిమిత్తం జూకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజుచే వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

# యువతను విస్మరించిన కేంద్ర బడ్జెట్.

## నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపని కేంద్రం.

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 24): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతను విస్మరించిందని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపలేదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన హామీ పదేండ్ల పాటు బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదని వారు విమర్శించారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉపాధి కల్పన గురించి ప్రస్తావించకుండా యువతని మరోసారి మోసం చేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవాలంటే ప్రతి ఏటా దాదాపు 78.51 లక్షల ఉ ద్యోగాలను సృష్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక శాఖ సర్వే సూచించిందని వారు గుర్తించారు. కేంద్ర ప్రభుత్వం శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు .బీజేపీ ప్రభుత్వం దాని మిత్ర ప్రక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించారని వారు ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని వారు అన్నారు. విభజన హామీల అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి వెనుకబడిన రాష్ట్రాలకి బడ్జెట్ కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే నిరుద్యోగ యువతకు కేటాయించి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు కేంద్ర ప్రభుత్వం సృష్టించకుంటే నిరుద్యోగ యువత ఉద్యమాల బాట మరియు నిరుద్యోగ హక్కులకై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు అభినందనలతో.. భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు

# అర చేతిలో అంతర్జాలంతో జాగ్రత్త

- ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురి అవుతున్నారు.
- ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.
- ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే
- సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి.
- బ్యాంకర్లు కూడా తమ ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలి.
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 24: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన సైబర్ నేరాన్ని ప్రస్తావిస్తూ తనకి కోరియర్ వచ్చిందని సైబర్ నేరగాడు ఫోన్ చేసి చెప్పడం అది తనది కాదని చెప్పి కాన్సిల్ చేసే క్రమంలో సైబర్ నేరగాడు పన్నిన వలలో పడి 5,00,000 రూపాయలుపోగొట్టుకున్నారని కాబట్టి ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సాదారణగా ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. అలాగే అసలు సైబర్ నేరాలు అనగా ఏమిటి?, సైబర్ నేరాల రకాలు మరియు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. సైబర్ క్రైమ్స్ పట్ల మనమంతా అవగాహన కలిగి ఉంటే వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చని అన్నారు. అలాగే ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి యుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతేగాక సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా / ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. బ్యాంకర్లకు విజ్ఞప్తి ఈ రోజు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకర్లు కూడా తమ ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలని బ్యాంక్ ఖాతాల పాస్ వడ్స్ మరియు ఓటిపి లు ఎవరికి పడేతే వారికి ఇవ్వకుండా ఖాతాదారులు జాగ్రత్త పడేలా చూసే బాధ్యత బ్యాంకర్ల పై ఉంటుందని కావున మారుతున్న కాలానుగుణంగా నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయని బ్యాంక్ మేనేజర్లు బ్యాంక్ సిబ్బంది కూడా తమ ఖాతాదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా కోరారు. సైబర్ ఫ్రాడ్ కాల్స్ మోసం జరిగే విధానం:

- సైబర్ మోసగాళ్లు ప్రముఖ లోన్ సంస్థల పేర్లతో లోన్స్ ఇస్తాం అని చెప్పి మోసాలు చేస్తున్నారు. లోన్ రావాలంటే ప్రాసెసింగ్ ఫీజు,జీఎస్టీ, ఇతర చార్జీల కింద అమౌంట్ పంపాలని చెప్పి డబ్బులు కాజేస్తారు. సైబర్ మోసగాళ్లు ప్రభుత్వ పథకాల పేరుతో కాల్స్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారు. నిజమైన ప్రభుత్వ ఉద్యోగులు మిమ్మల్ని డబ్బులు లేదా బ్యాంకు వివరాలు అడగరు.
సైబర్ మోసగాళ్లు ప్రముఖ సంస్థల పేర్లతో కాల్స్ చేసి మీకు స్క్రాచ్ కార్డ్స్ వచ్చాయని, మా కంపెనీ ఆఫర్స్ ఇస్తుంది అని చెప్పి మోసాలు చేస్తున్నారు. ఏ సంస్థలు ఎలాంటి కాల్స్ చేయవని గుర్తుంచుకోండి. జాగ్రత్త సూచనలు గుర్తు తెలియని వ్యక్తులు లోన్ ఇస్తాం అని చెప్తే నమ్మకండి, లోన్స్ కోసం బ్యాంక్స్ ని సంప్రదించండి.
- మీకు డబ్బులు వచ్చాయి అని చెప్పి మిమ్మల్ని డబ్బులు పంపించమంటున్నారు.అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్లు అని గుర్తించండి. ఆఫర్స్ లేదా స్క్రాచ్ కార్డ్స్ సంబంధించి అధికారిక వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే క్లైమ్ చేస్కోండి.1930 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఏపీకే/ఈ ఎక్స్ ఈ మోసం జరిగే విధానం నందు ఎవరైన తెలియని వ్యక్తి నుండి గాని, తెలిసిన ఫోటో ఉన్న ప్రొఫైల్ నుండి గాని ఏ పీకే ఈ ఎక్స్ ఈ ఫైల్ వస్తే వాటిని డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చెయ్యకండి.
- అలాంటి ఏ పీకే ఫైల్స్ మీ మొబైల్ కి వచ్చే కాల్స్ మెసేజెస్ ని సైబర్ మోసగాళ్లకు ఫార్వర్డ్ చేస్తాయి. ఈ ఎక్స్ ఈ ఫైల్స్ మీ కంప్యూటర్ లో వున్న మీ వ్యక్తి గత బ్యాంకింగ్ కి సంబంధిన పూర్తి వివరాలను సైబర్ మోసగాళ్లకు అందచేస్తాయి. జాగ్రత్త సూచనలు : అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. వాళ్ళు పంపిన ఎలాంటి యాప్స్ (ఏపీకే ఫైల్స్) ఇన్స్టాల్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు ఓ.టి.పి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకండి. అన్అఫీషియల్ (అనధికార) సోర్స్, థర్డ్ పార్టీ యాప్ స్టోర్స్ నుంచి ఇన్స్టాల్ చేసుకునే యాప్స్ మాల్వేర్ స్పైవేర్ ఉంటుంది, అవి మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ పాస్వర్డ్లను దోచేస్తాయి. సైబర్ క్రైమ్ ని **WWW.cybercrime.gov.in** నందు రిపోర్ట్ చేయండి ప్రకటనల ద్వారా మోసం జరిగే విధానం:ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్, ట్విటర్, గూగుల్ ప్లాట్ ఫారమ్స్ వస్తున్నా ప్రకటనలు అన్ని నిజమైనవి కాకపోవచ్చు, వాటిని నమ్మి ముందుగా డబ్బులు చెల్లించి మోసపోకండి.సైబర్ మోసగాళ్లు ఎల్రోనిక్, బట్టలు ఇతర నకిలీ ప్రకటనలతో మిమ్మల్ని ఆకర్షించి మెయిల్ ద్వారా కాని మెసేజ్ ద్వారా కాని లేదా ఫోన్ కాల్ ద్వారా కాని మీ బ్యాంకు వివరాలు ఓటిపి తెలుసుకొని మీ బ్యాంకు ఖాతాలోని డబ్బులన్నీ దోచేస్తారు.కాష్ ఆన్ డెలివరీ పెట్టిన, ముందుగా మీకు నకిలీ లేదా డ్యామేజీ అయిన వస్తువులు పంపించి, మీరే వాళ్ళ కాంటాక్ట్ లోకి వెళ్లేలా చేసి, మీ బ్యాంకు వివరాలు మరియు ఓటిపి తెల్సుకొని డబ్బులు లాగేస్తారు జాగ్రత్త సూచనలు : నమ్మదగిన వెబ్సైట్ నుండి మాత్రమే షాపింగ్ చెయ్యండి. ఆన్లైన్ లో తక్కువ ధర కి వస్తున్నాయి అని కొనుగోలు చెయ్యటానికి మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు తెలియజేసి సైబర్ మోసాలకు గురి కాకండి. అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకండి.

# టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 24 చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్తు ప్రభుత్వ పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రోల్ ఆఫ్ యూత్ ఇన్ బిల్డింగ్ ఏ స్మార్ట్ ఇండియా అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన సీనియర్స్ విభాగంలో ఫస్ట్ కొండబత్తిని సమన్విత, సెకండ్ సాత్విక, థర్డ్ జశ్వద.జూనియర్ విభాగంలో ఫస్ట్ కొండబత్తిని సాక్షిత సెకండ్ యామిని, థర్డ్ సాహిత్య గెలుపొందారు.వారికి గోల్డ్, సిల్వర్, బ్రాంగ్ మెడల్స్ తో పాటు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు,ఉపాధ్యాయులు, టాటా బిల్డింగ్ ఇండియా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# పిడిఎసు , ప్రజా సంఘాల నాయకుల ముందస్తు అరెస్టులుు

## అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అపలేరు

## అక్రమ అరెస్టులను ఖండించండి




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 24 విద్యా రంగానికి 30% బడ్జెట్ ను కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ముందస్తుగా ఇంటి వద్ద నిర్బంధించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని , రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30%నిధులు కేటాయించాలనీ, అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీ లను నియమించాలనీ , జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని , పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని, సంక్షేమ యూనివర్సిటీ హాస్టల్స్ లో మెస్ చార్జీలు పెంచలని డిమాండ్ చేస్తూ...

# కరెంట్ షాక్ తో రైతు మృతి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 24: మెదక్ జిల్లా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపనయ్య తాండకు చెందిన రైతు కట్రోత్ లక్ష్మణ్ (43) అనే రైతు విద్యుత్తు షాక్ తో మృతి చెందాడు. బుధవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన లక్ష్మణ్ బోరు మోటర్ వద్ద కేబుల్ వైర్ తాకడంతో అక్కడికక్కడే లక్ష్మణ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, బంధువులు సంఘటన స్థలం చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలం వద్ద కు చేరుకున్న రామాయంపేట పోలీసులు మృతుడు లక్ష్మణ్ వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

# శాసనమండలిలో రైతు భరోసా(రైతు బంధు) గురించి ప్రస్తావించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్సీ గారు ప్రసంగిస్తూ రైతు భరోసా (రైతు బంధు) పథకాన్ని పెట్టుబడి సహాయం కింద గత ప్రభుత్వం పంట పనులు మొదలు కాకముందే రైతుల ఖాతాల్లో జమ అయ్యేది కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పథకాన్ని సంబంధించి విధి విధానాలు ఇప్పటికీ ప్రకటించకపోగా, ఈ వర్షాకాలం పంటలు మొదలయ్యి పంటలు కలుపు తీయడానికి వచ్చినా కూడా ఇంతవరకు రైతు భరోసా(రైతు బంధు)అనేది రైతుల ఖాతాలో జమ కాలేదు.ఇంతకు ఈ వంటకు రైతు భరోసా ప్రభుత్వంఇవ్వాలనుకుంటుందా?? అని శాసనమండలిలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రభుత్వాన్నినిలదీశారు.అయితే ఈ ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా పథకానికి సంబంధించిన సలహాలు సూచనలు రైతుల నుండి తీసుకుంటున్నారు అని ప్రభుత్వ అధికారులు అంటున్నారు కానీ గత ప్రభుత్వం హయాంలో రెండు వేలకు పైగా రైతు వేదికలు ఏర్పాటు చేశారు అయితే ఏ రైతు వేదికలో సలహాలు తీసుకుంటున్నారో తెలియడం లేదని ఎమ్మెల్సీ శాసనమండలిలో ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.

# భారీ వర్షాలతో కూలిన ఇండ్లు



దుబ్బాక:జూలై24,(తెలంగాణ కెరటం) టీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పురాతన ఇండ్లు నేల కూలుతున్నాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో పలుచోట్ల ఇండ్లు కూలిపోవడంతో బాధితులు ఇబ్బందు లకు గురయ్యారు.దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు ఎస్సి కాలనీలో ఎడ్ల లింగవ్వ కు చెందిన పెంకుటిల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది.ప్రభుత్వం తమకు సాయం అందించాలని బాధితులు కోరారు.ఇల్లు కూలిపోవడంతో ఇంట్లోనే 80 వేలు ఆస్థి నష్టం వాటిల్లింది. ఇంట్లో సామాగ్రి ధ్వంసం కావడం జరిగిందని వాపోయారు.వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు జరగకముందే పురాతన ఇండ్లలో ఉన్న వారిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి పంపించాలని కోరుతున్నారు.

# మర్కుక్ హెడ్ కానిస్టేబుల్ ఈ.బాలరాజ్ సస్పెండ్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 24: సిద్దిపేట జిల్లా మర్కుక్ పోలీస్ స్టేషన్ లో ఈ.బాలరాజ్,హెడ్ కానిస్టేబుల్ పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా,ఉ న్నతాధికారులు విచారణ జరిపిన తదనంతరం బుధవారం రోజు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన పోలీస్ ఉ న్నతాధికారులు.

ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు.క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉ పేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,24 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఐలాపూర్ రోడ్ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ముందర మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మొక్కలు నాటి, ట్రీ గార్డ్స్ అమర్చారు. ఈ సందర్భంగా కమిషనర్ బట్టు తిరుపతి, మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ మాట్లడుతూ వన మహోత్సవం కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణానికి ఎంతగానో మేలు చేస్తాయని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అల్లే రాము, మన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కట్కం గణేష్, గుడిసె కోటేష్, తీగల శోభన్ రావు, కోడూరి ప్రేమ్ కుమార్, ప్రవీణ్, దయా మదన్, మంచికట్ల విజయ్, పట్టణ ప్రణాళిక అధికారి ప్రవీణ్, సహాయ అధికారిణి రమ్య, మాజీ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజయ్య, మన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పాఠశాలను అకస్మిక తనికి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 23 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కల్హేర్ మండల కేంద్రంలోని పాఠశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు

పాఠశాల చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు బోటుపైన రాయించి తెలుసుకున్నారు సాంకేతిక విద్యను అధ్యాపకులు బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు డిజిటల్ పాఠాలు తమకు బోధిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత ఉ ద్యోగాలు సాధించాలని. అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్డీవో ఎంఈఓ పాల్గొన్నారు

# నిలిచిన రోడ్డు పనులు.తలెత్తుతున్న ఇబ్బందులు



దుబ్బాక:జూలై24,(తెలంగాణ కెరటం)నేషనల్ హైవే 365 డిజీ పనులు నత్త నడకన కొనసాగడంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు పనులు చేపట్టి అర్ధంతరంగా వదిలేయడం పై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డుకు ఒకవైపు పనులు పూర్తయి మరోవైపు పనులు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తిమ్మాపూర్ బస్ స్టాప్ వద్ద నిల్చోడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా ప్రయత్నం చేయాలి



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 24 జుక్కల్ నియోజకవర్గం లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని గెలుపు దిశగా బలోపేతం చేయాలని బిజెపి పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గారి అన్నారు. బుధవారం నాడు ఆయన పిట్లం మండలంలోని బిజెపి పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పరిచి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామాలలోకి వెళ్లి ప్రజలకూ చెప్పాలని ఆయన బిజెపి నాయకులకు సూచించారు. రేషన్ బియ్యం మరియు ఇతర అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియపరచాలని ఆయన బిజెపి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బెజుగాం నర్సింలు, అశోక్ రాజ్, మోహన్ రెడ్డి, పడిగెల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల ప్రారంభం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,24 : కోరుట్ల బస్ డిపో మేనేజర్ ఎన్.మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ లు భద్రత నియమాలను తప్పకుండా పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. డిపో మేనేజర్ ఎన్.మనోహర్ మాట్లాడుతూ ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ప్రమాదహిత వారోత్సవాల ప్రారంభం, రెండవ రోజు శిక్షణ రోజు, మూడవ రోజు మెడికల్ ఎగ్జామినేషన్ రోజు నాలుగవ రోజు ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్ల రోజు, ఐదవ రోజు మెయింటెనెన్స్ డే, ఆరవ రోజు ఫ్యామిలీ కౌన్సిలింగ్ రోజు, ఏడవ రోజు డ్రైవర్స్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, మెకానిక్ లు, కండక్టర్లు సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిశేధిత గంజాయి స్వాధీనం..

### ఒకరిపై కేసు నమోదు



తెలంగాణ కెరటం,జులై 24 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ మండలాల్లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ మండలం ఈస్గాంలో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మ దగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈస్గాంలోని విలేజ్ నంబర్ 8 లో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ మండల్ ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి 200 గ్రా లభ్యమయ్యాయి. సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి ఈస్గాం పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. వాటి విలువ రూ. 6000/- గా ఉంటుందని, గంజాయినీ మరియు నిందితున్ని ఈస్గాం పోలీసు స్టేషన్ లో అప్పగించి నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు. ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ. వెంకటేష్ పీసీ లు మధు, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

- కేసీఆర్ పాలనలో అంతా అవినీతి అక్రమాలే
- డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి
- చేర్యాల మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 24 : డైనమిక్ ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని, ఏకకాలంలో రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందని జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ..10 సంవత్సరాలు కేసీఆర్ పాలనలో వారి మోసాలను భరించలేకనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. 7లక్షల కోట్ల అప్పులు చేసారని, వారు చేసిన అప్పులు కోట్లు రూపాయల అప్పులు కాంగ్రెస్ కట్టాల్సి వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి 10 సంవత్సరాలు అధికారం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచి ఈ ప్రాంతాన్ని దోచుకోవడానికి వచ్చారని, అలాంటి నాయకున్ని గెలిపించుకుంటే ఈ ప్రాంతానికి ఆగం చేస్తున్నాడని దొంగ ఓట్ల ఎమ్మెల్యేగా ముద్రపడనున్నదని తమ దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని ప్రతాపరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి వర్గాలు లేవని అలాంటి ఆలోచన ఉన్న వ్యక్తులు వారి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కొంతమంది మార్కెట్ చైర్మన్ అమ్ముకున్నారని చేస్తున్న ఆరోపణపై ప్రతాప్ రెడ్డి ఘాటుగా స్పందిస్తూ తాను ఏనాడు డబ్బులకు ఆశపడి పదవులు ఇవ్వలేదని అలాంటి నైజం నాది కాదని తానేంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసని హితవ్ పలికారు. ఈకార్యక్రమంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ నల్లనాగుల శ్వేత, వైస్ చైర్మన్ కమిడి జీవన్ రెడ్డి, డైరెక్టర్లు ఇర్రి రాంరెడ్డి, అసర్ల అంజయ్య, అర్జుల పోషి రెడ్డి, వంగా కృష్ణారెడ్డి, బైతి శ్రీనివాస్, ధరావత్ లక్ష్మి, సింగపాక కుమార్, చల్లా అండాలు, బండారి కనకయ్య, బైరగోని భాను గౌడ్, పాల లక్ష్మీనారాయణ, తడక లింగమూర్తిలు పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో బోనాల పండుగ

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,24 : కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు బుధవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ లు పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మ వారికి పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థినీ విద్యార్థులు బోనాలు ఎత్తుకొని శిశు మందిర్ నుంచి బయలుదేరారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో, విద్యార్థినిలు అమ్మ వారి వేషధారణలో ఊరేగింపుగా కోరుట్ల పట్టణ పురవీధుల గుండా ప్రముఖ కూడల్లలో నృత్య ప్రదర్శనలతో ముందుకు సాగారు. అమ్మ వేషధారణ, కోలాటం, యోగుచాప్ తదితర ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం కోరుట్ల పట్టణంలో మొట్టమొదటిగా సరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని విద్యార్థులచే ప్రథమంగా తెలంగాణ సాంప్రదాయ బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా అంతకు రెట్టింపు ఉత్సాహంతో హై స్కూల్ విద్యార్థులచే ఇంకా ఘనంగా ఈ సంవత్సరం నిర్వహించుకోవడం నిజంగా గొప్ప విషయమని అన్నారు. వర్షంలో సైతం ఎక్కడ కూడా వర్షాన్ని లెక్కచేయకుండా విద్యార్థినీ విద్యార్థులు నూతన ఉత్సాహంతో ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర నడకదారిలో నృత్య ప్రదర్శన చేస్తూ వాగు దగ్గరలోని పోచమ్మ అమ్మ వారికి శిశు మందిర్ పక్షాన బోనాలు సమర్పించి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సిరిసంపదలతో విరజిల్లాలని విద్యార్థిని విద్యార్థులకు మంచి బుద్ధులు ఇస్తూ విద్యావంతులు కావాలని కోరుకున్నట్లు తెలిపారు. మన తెలంగాణ ఉనికిని చాటే మన సాంప్రదాయం ఆషాడ మాస బోనాలలో భాగంగా కోరుట్ల పోచమ్మ తల్లికి బోనాలను విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించడం వలన భవిష్యత్తులో మన ఆచారము సంస్కృతి



సాంప్రదాయాలను విద్యార్థి దశ నుంచే నేర్చుకోవడం జరుగుతుందని, హిందూ దేవి దేవతల గొప్పతనాన్ని తెలుసుకోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోపూ వెంకటేష్, ప్రబంధకారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు అందె శివప్రసాద్, కొండబత్తిని అమర్నాథ్ సమితి కార్యదర్శి చెట్పల్లీ శంకర్, అధ్యాపక బృందం ప్రబంధకారిణి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కేకేను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,2 : మాజీ రాజ్యసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కె.కేశవరావును కొరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ మంగళవారం బంజారాహిల్స్ లో కలసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## వసతి గృహ ఆవరణలో వన మహోత్సవం



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కళాశాల బాలుర వసతి గృహ ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు నారాయణఖేడ్ వసతి గృహ సంక్షేమ అధికారి చంద శ్రీనివాస్ సంయుక్త వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్. వసతి గృహ ఆవరణలో గోతులను తవ్వి వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన మొక్కలను సంరక్షిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## నిబంధనలు కఠినం చేసిన ఆర్‌బీఐ

దేశీయ నగదు లావాదేవీలకు సంబంధించి 2011 అక్టోబర్‌లో జారీ చేసిన నిబంధనలను ఆర్‌బీఐ సవరించింది. ఇకపై బ్యాంకులు తమ వద్ద ఖాతా లేని వారికి ఇస్తున్న నగదు విషయంలో.. ఆ వ్యక్తుల రికార్డులను భద్రపరచాలని సూచించింది. ఈ కొత్త నిబంధనలు 2024 నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సవరించిన నిబంధనల ప్రకారం.. క్యాష్ పే ఔట్ సేవలు (నగదు చెల్లింపులు)కు సంబంధించి సొమ్ములు అందుకున్న వ్యక్తి పేరు, చిరునామా వివరాలను బ్యాంకులు విధిగా భద్రపరచాలి.

# భూములు కొనేటపుడు తస్మా జాగ్రత్త..!



తెలంగాణ కెరటం : సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలము లో భూములు కొనేటప్పుడు తస్మా జాగ్రత్త ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమి నీ,పనికి రాని భూమినీ.ప్రాజెక్టు లో మునిగినా భూములకు ఉన్న పట్టా పాసుబుక్ ద్వారా మధ్యవర్తులు,దళారులు,గ్రామ మనిషి ఒక టీం గా ఎర్పడుతారు.ఎవరైనా కొనడానికి వచ్చినపుడు కొనేవారితో పట్టదారుడు హాస్పిటల్ లో ఉన్నాడు అర్జంట్ గా డబ్బులు అవసరం ఉన్నవి అని నమ్మిస్తారు, తర్వాత రోడ్ పక్కన ఉన్న భూమినీ చూపించి ఇదే భూమి అని ఇదే సర్వే.నంబర్ అని చెప్పుతారు మరియు పక్క భూమి వాళ్ళు కూడా డమ్మి వాళ్ళను ఉంచుతారు,సర్వే కూడా చేస్తున్నట్టు నటిస్తారు.బయట హైదరాబాద్.వివిధ జిల్లాల నుండి కొనడానికి వచ్చినవారిని రోడ్ పక్కనే ఉంది తక్కువకు వస్తుంది అని చెప్పి అంత డమ్మీ వాళ్ళతో మాట్లడిస్తారు మరియు ఓనర్ కి అర్జంట్ ఉంది అని తొందరగా డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తాం అని చెప్పుతారు మరియు ఆ టైమ్ లో ఓనర్ నీ పరిచయం చేయరు కొన్ని డబ్బులు ఓనర్ కి ఇచ్చి పంపించేస్తారు. అది నమ్మి కొనేవారు వాళ్ళు మాయ లో పడి డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని తీరా ప్లేస్ మీదకు వెళ్ళేసరికి మాది అని అసలు పట్టదారుడు వస్తాడు. అమ్మిన భూమి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ఉన్న భూమి లేదా గుట్టల మీద పనికి రాని భూమి ఉంటది. గతం లో సిర్గాపూర్ పీస్ లో కేసు కూడా నమోదు అయింది. సిర్గాపూర్ మండలము లో ఎవరైనా బయటనుంచి భూమి కొనడానికి వస్తె ఫిజికల్ గా ఉన్న భూమి రెవెన్యూ రికార్డు లో.మ్యాప్ లో కరెక్ట్ ఉందా! మధ్యవర్తులను కాకుండా గ్రామం లో వ్యక్తుల ద్వారా తెలుసుకోవాలి, టిపన్ కూడా చెక్ చేసుకోవాలి.చుట్టూ బౌండరీల సర్వే నెంబర్లు కూడా తెలుసుకోవాలి. అన్ని తెలుసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ఎస్ ఐ డి.వెంకట్ రెడ్డి సూచించారు

## లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో అన్నదానం..



తెలంగాన కెరటం నారాయణపేట ప్రతినిది: లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో లయన్ శరణప్ప సహకారంతో బుధవారం మఖ్తల్ పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. లయన్ శరణప్ప కోడలు గీతా అంబ్రేశ్ జన్మదినం పురస్కరించుకొని సుమారు 500 మందికి పైగా అన్నదానం చేశారు. ఆలయంలో తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు కోళ్ళ వెంకటేష్, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, నాగరాజ్ , మామిళ్ల పృథ్వీరాజ్, జుబేర్, రఘు ప్రసన్న భట్, రవికుమార్ గౌడ్, కుటుంబ సభ్యులు పారిజాత, అజయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నివారించాలి.



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జులై 24 : చెంగిచెర్ల... డ్రైవర్లు స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నివారించాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు.. మానవ తప్పిదాల వల్ల నిర్లక్షపు డ్రైవింగ్ వల్లె ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, డ్రైవర్ లు అప్రమత్తంగా విధులు నిర్వర్తించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. వర్షాకాలంలో వేగ నియంత్రణ చాలా ముఖ్యమని, మూలమలుపుల వద్ద ఓవర్ టేకింగ్ చేయవద్దని తెలిపారు. ప్రమాదరహిత డిపోగా చెంగిచెర్ల డిపోను తీర్చిదిద్దేందుకు ప్రతి డ్రైవర్ కృషి చేయాలని తెలిపారు. ఘట్ కేసర్ ఎస్సై జి నరసింహ్మా మాట్లాడుతు రోడ్డు ప్రమాదాలు జరుగకుండ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మానసిక ప్రశాంతత లేకుండా, నిద్రలేమి తో విధులు నిర్వర్తించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నిర్లక్ష్యమే ప్రమాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని చెప్పారు. బస్సును నడిపే ముందు కండిషన్ తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, రోడ్డుపై ఎక్కిన తర్వాత నిబంధన నిబంధనల ప్రకారమే డ్రైవింగ్ చేయాలని కోరారు. నగరంలో డ్రైవింగ్ చేయడం కష్టతరమైనప్పటికీ ఓపిక, సహనంతో డ్రైవింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ఆర్టీసీ సిబ్బందికి వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, సూపరిండెంట్ రత్నమ్మ, డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) అరుణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్న తండ్రిని హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైది

### -20,000 /- రూపాయల జరిమాన జిల్లా ఎస్పీ సింధుశర్మ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24: భూక్య ఫకీరా తండ్రి ధర్మ వయసు 65, కులం లంబాడ, వృత్తి వ్యవసాయం, క్యాసం పల్లి తండా చెందిన వ్యక్తిని ఉగ్రవాయి శివార్ లో ఇంద్రసేనారెడ్డి పొలం వద్ద మృతుని కొడుకు కొట్టి ఉరి వేసినట్లు ఉన్నది అని మృతుని తమ్ముని కొడుకు భూక్య హుస్సేన్ తండ్రి చందర్ ఫిర్యాది మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినది.

పరిశోధనలో భాగంగా మృతుని తమ్ముని కుమారులను, కూతురిని, గ్రామస్తులను విచారించి నేరస్తుడైన / మృత్యుని కుమారుడు బుక్య భాషను అరెస్టు చేయడం జరిగింది.మృతునికి నేరాస్తుడికి భూమికి సంబంధించిన లోను డబ్బుల విషయంలో తగాదాలు కలవు. దానిని మనసులో పెట్టుకొని తేదీ 09.03.2021 నాడు మధ్యాహ్నం అందాజా 12 గంటలకు నేరస్థుడు తన తండ్రి తో బ్యాంకులో ఉన్న లోను గురించి కామారెడ్డి వెళ్దామని చెప్పి తన బైక్ పై ఎక్కించుకొని ఉగ్రవాయి శివారికి రాగానే ఇంద్రసేనారెడ్డి పొలం దగ్గర నేరస్థుడు మృతుని దొరకబట్టి చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టి పొట్టలో చాతి పై గుద్ది కింద పడేసి అతని మెడలో ఉన్న తువ్వాలతో మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినాడు. ఈ విషయములో నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి గౌ. డాక్టర్ సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్ నిందుతునికి జీవిత ఖైదు పాటు 20,000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.

ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన సీఐల చంద్రశేఖర్ రెడ్డి, పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సి ఐ, రామన్, ప్రస్తుత ఎస్ఐ రాజు, కోర్ట్ కానిస్టేబుల్ బాలకృష్ణ, దేవిచంద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు క్యూ ఆర్టిప్రజల భద్రత ప్రధాన లక్ష్యం

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్య%శీ% అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు సమావేశం లో ఎస్పి గారు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని,శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని,ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని , విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అన్నారు.అలాగే జిల్లా పోలీసు సిబ్బందితో క్విక్ రియాక్షన్ టీమ్స్ (3) క్యూ పార్టీ (క్విక్ రియాక్షన్ థీమ్స్) ఏర్పాటు చేసి జిల్లాలోశాంతి ,సౌమ్యం, పారదర్శక నిర్వహణకు ఈ క్విక్ రియాక్షన్ టీమ్స్ (3) క్యూఆర్టి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ, అదుపునకు మరియు నేరాల గుర్తింపు శాంతి భద్రతల (లా%a% ఆర్డర్) సంరక్షణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని ఇందుకు అనుగుణంగా జిల్లాలో 3 క్యూఆర్టి లు కేటాయించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఇందులో బాగంగా (యు ఆర్ టి) బలగాలను విస్తృతంగా వినియోగించి లాంఆర్డర్ నిర్వహించడంలో, ఏదైనా నిరసనలకు వెంటనే స్పందించడంలో, ఈ కీలక సమయంలో పౌరుల భద్రతను నిర్ధారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్విక్ రియాక్షన్ టీమ్స్ క్యూఆర్టి ఉద్దేశం విధులు జిల్లాలో ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు సంభవిస్తే వెంటనే స్పందించేందుకు క్యూఆర్టి బలగ బృందాలు వ్యూహాత్మకంగా నివారించడానికి కేటాయించబడ్డాయి.



వేగవంతమైన స్పందన ఏదైనా నిరసన లేదా లాంఆర్డర్ పరిస్థితిలో తక్షణ సహాయం అందించడం. నిరంతర పర్యవేక్షణ , జిల్లా అంతటా శాంతిని కొనసాగించడం. నిరోధకత: బలమైన పోలీస్ ఉనికితో ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనకుండా నిరోధించడానికి క్యూఆర్టి ల వినియోగం ఉపయోగించబడుతుంది. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే ఈ బలగాలు సత్వరమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ శాంతి వాతావరణం నెలకొల్పడం ప్రజలకు విజ్ఞప్తి. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు తెలుపగలరు.

ప్రజలందరూ కలసికట్టుగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు.

# చినుకు పడితే చిత్తడే..!

- సమస్యల వలయం లో పడమటి తాళ్ళ గ్రామం
- గ్రామానికి రోడ్డు కరువు
- వర్షాలు వస్తె రాకపోకలు బంద్
- పట్టించుకోని అధికారులు, రాజకియ నాయకులు





తెలంగాణ కేరటం నల్గొండ జిల్లా ప్రతినిధి: మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పడమటి తాళ్ళ గ్రామం మండలానికి కూత వేటు దూరంలో ఉంటుంది, అయిన నేటికీ ఆ గ్రామానికి సరైనా రోడ్డు లేదు, చినుకు పడితే చిత్తడిగా గ్రామం తయరువతుంది, వర్షాలు వస్తె రోడ్డు అంత గుంతలుగా మారిపోతుంది అని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు, గ్రామం లో ప్రధానంగా నీళ్ళ సమస్య ఉన్నది అని, మోరీలు లేక మురుగు నిరు అంతా రోడ్డు పైనే ఉంటుంది అని అన్నారు, గ్రామ ప్రజలు ఏమి కావాలన్న చండూరు పట్టణానికి రావాల్సిందే, గతంలో ప్రభుత్వం రోడ్డు శంకుస్థాపన చేసిన కూడా నేటికీ అది నోచుకోలేదు అని గ్రామ ప్రజలు అంటున్నారు, అటు అధికారులు, రాజకియ నాయకులు, ఇకనైనా పట్టించుకోవాలి అని గ్రామ ప్రజలు మొర పెట్టుకుట్టున్నారు. వాయిస్: మా గ్రామానికి రోడ్డు లేదు, గతంలో శంకుస్థాపనలు చేసి వదిలేశారు, మాకు రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది, అధికారులు రాజకియ నాయకులు పట్టించుకోని మా గ్రామానికి రోడ్డు వేయాలని కోరుతున్నాను. జక్కర్తి శంకర్ మాజీ ఉ పసర్పంచ్

# ప్రధాని కుర్చీని కాపాడుకునే బడ్జెట్ రాజీవ్ కుమార్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు గాడిద గుడ్డుని ఇచ్చింది. ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు,జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్ కామారెడ్డి:జిల్లా కేంద్రంలో జరిగిన ఒక సమావేశంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు బీసీ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాని, అంబాని లకు కట్టబెట్టడానికి కేవలం ప్రధానమంత్రి కుర్చీని కాపాడుకోవడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ గా ఉందని ఎద్దేవా చేశారు. బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరు కూడా పలకనంత వివక్ష ఎందుకని భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ బీహార్ ,గుజరాత్ మాత్రమే ఉన్నాయా, విభజన హామీలలో తెలంగాణ అభివృద్ధి కూడా ఉందని విషయం కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక మంత్రికి తెలుసా అని ప్రశ్నించారు. తెలంగాణ లేదా తెలంగాణ నుంచి గెలిచిన ఎనిమిది ఎంపీ సీట్లు ఇందుకేనా అని అన్నారు. తెలంగాణలో యువత , నిరుద్యోగులు లేరా ఐఐఎం ఐటీ కారిడార్ అవసరం లేదా పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు, రీజనల్ రింగ్ రోడ్లు ఎక్కడ అని ప్రశ్నించారు. గుజరాత్ బుల్లెట్ రైలుకు ఇచ్చే బడ్జెట్ కూడా తెలంగాణకు ఇవ్వకపోవడం ముమ్మాటికి వివక్ష చూపడమేనని అన్నారు. వర్తమానంలో అభివృద్ధి జరిపే ఆలోచన లేని వివక్ష చూపే తత్వం కలిగిన ప్రధానమంత్రి మోడీ, కేంద్ర ప్రభుత్వానికి 2047 విజన్ అనేది గాల్లో మేడలు కట్టినట్టుగా ఉందని 50 సంవత్సరాల లో ఎన్నో సంక్షోభాలు విపత్తులను ఎదుర్కొని దేశాన్ని కాపాడింది కాంగ్రెస్ పార్టీనని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలను చిరు వ్యాపారులను విస్మరించి కేవలం మిత్ర పక్షాలకు దోచిపెట్టె బడ్జెట్ అని తెలంగాణకు నిధులు తీసుకొచ్చే సత్తా లేని మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ రాజీనామా చేయాలని అన్నారు.



# అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై

## ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ విజయ్ భాస్కర్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి అక్కన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. విజయభాస్కర్, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

# జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 24): నాగర్ కర్నూలు కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరానికి ఎదురుగానున్న జి 32 , రూమ్ లో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా పాలన సమస్యలపై వచ్చే ప్రజలకు సౌకర్యార్థంగా ఉండేలా జిల్లా కేంద్రంలో ప్రజా పాలన కేంద్రాన్ని ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు వినియోగించుకొని, లబ్ధిదారులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువయ్యేలా జిల్లా యంత్రాంగం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం ఎదురుగా జి 32 రూమ్ నెంబర్ లో (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. అయితే వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

# బిజెపి నిజాంపేట్ మండల కార్యవర్గ సమావేశం.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: మెదక్ బిజెపినియోజక వర్గం ఇన్చార్జి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పంజ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశంలో బిజెపిబూతు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు,ప్రత్యక్షంగా పరోక్షంగా పనిచేసిన ప్రతి ఒక్కరికిపార్టీ తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి 2028 లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడులా పనిచేయాలని పార్టీ కార్యకర్తలు అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటామని ఏ కష్టమైనా ముందుంటామని విజయ్ కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఎన్నికల్లో గ్రామాలలో పోలింగ్ బూత్లలో అధిక ఓట్లు రావడానికి కృషిచేసిన ముఖ్య నాయకులకు విజయకుమార్ బిజెపి జిల్లా నాయకులతో కలిసి వారికి సన్మానం చేయడం జరిగింది.

# స్మిత సబర్వాల్ ఆఫీస్ ముట్టడి



తెలంగాణ కెరటం కళాబ జిల్లా ప్రతినిధి 24 వికలాంగుల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వాక్యాలు చేసిన స్మిత సబర్వాల్ ఐఏఎస్ దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు నడిమిదొడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేసారు తన రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలను తక్షణమే ట్విట్టర్ నుండి తొలగించాలని హెచ్చరించారు శరీరక వైఖల్యం కంటే మానసిక వైఖల్యం ఈ సమాజానికి చాలా ప్రమాదకరం అని నడిమిదొడ్డి శ్రీనివాస్ అన్నారు రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ తక్షణమే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే ఈ నెల 29న" జై భీమ్ యూత్ ఇండియా ఆధ్వర్యంలో "విద్యార్థులు యువకులతో కలిసి పెద్ద ఎత్తున స్మిత సబర్వాల్ కార్యాలయాన్ని వేలాది మందితో ముట్టడిస్తామని హెచ్చరించారు మీ నడిమిదొడ్డి శ్రీనివాస్ జై భీమ్ యూత్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

# బెజ్జంకి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ





తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 24 : బెజ్జంకి పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ మేడమ్ సందర్శించి, బెజ్జంకి రక్షకభటాధికారి కృష్ణారెడ్డి మరియు సిబ్బంది కి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలని, గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేయాలని, నిజాయితీగా విధులు నిర్వహించాలని విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్ ను తనిఖీ చేశారు. ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వాలని, అంకితభావంతో విధులు నిర్వహించాలని, అదే సమయంలో సిబ్బంది ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాలకు మోసపోకుండా, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి స్కూల్ లలో, కాలేజీలలో, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వాటిని అమ్మే వారిపై, సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని, ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని, తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల సాధక బాధకాలను తెలుసుకోవాలని, ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని, గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు రిపేర్ చేయించాలని, కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ, పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని అదేశించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ శంకర్ రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య గౌడ్, కనకయ్య, అంజయ్య, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలిని గుర్తుపట్టగలవారు పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 24): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో గల శ్రీరామ హోండా షోరూం ఎదురుగా గల మల్లంకుంట చెరువు సమీపంలో గుర్తుతెలియని మహిళ దాదాపు (45) సంవత్సరాలు ఉంటుందని, మృతురాలి వంటిపై పసుపు రంగు జాకెట్టు, నల్లని లంగా ధరించుకొని, చేతులకు ఆకుపచ్చ గాజులు ధరించి, మల్లంకుంట చెరువు సమీపంలో నీటిలో పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందిందని, కాబట్టి పై మృతురాలని గుర్తు పట్టిన వారు పోలీస్ స్టేషన్లో ఎస్సై సంప్రదించాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

# కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్ 13వ, వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్ 13వ, వార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రమాదకరమైన పెచ్చులు ఊడిపోయి ఉన్న ఇళ్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు అలాగే రోడ్ల గుంతలను మురి కాలువలను,ఎప్పటికప్పుడు శుభ్రత చేస్తూ ఉండాలని మంచినీటి సౌకర్యం ఉ ండేటట్టు చూడాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు పరిశుద్ధ నిర్వాహనకు అత్యంత ప్రాధాన్యతాన్నిస్తున్నామని ఆమె అన్నారు మరియు జోన్ 1,జోన్ 2, గా మాస్ క్లీనింగ్ కొరకు పెట్టడం జరిగిందని చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత వార్డ్ కౌన్సిలర్, శంకర్ రావు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, అంజద్,సాయిబాబా, పంబరి శీను,రవి పటేల్, పందు శ్రీకాంత్,ఒడెం సందీప్, చిట్టిబాబు, సుంకరి శ్రీనివాస్ బొట్టు కుర్మా మహిపాల్, రాజేష్,కుర్మా మనోహర్, కొనింటి స్వామి,తదితరులు గ్రమస్థులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతలకు దూరంగా ఉండాలి: అఖిలేష్

బీజేపీ నేతలకు దూరంగా ఉండాలని సమాజ్ వాదీ పార్టీ నాయకులను ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హెచ్చరించారు. బీజేపీ నేతలను సమాజ్‌వాదీ పార్టీలోకి తీసుకోవడాన్ని సమర్థించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. బీజేపీలో అయోమయం నెలకొందని.. నాయకులంతా సేఫ్ జోన్ చూసుకుంటున్నారని.. అలాంటి వారిని తమ పార్టీలో చేర్చుకోవద్దని అఖిలేష్ స్పష్టం చేశారట. కాగా, 2027లో యూపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.

# చాడ వెంకటరెడ్డి పరామర్శ



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 24 చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు శ్రీమూర్తి సాయి రెడ్డి పెద్ద కుమారుడు శ్రీ మూర్తి రమేష్ (ఆర్.ఎం.పి) గత రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. బుధవారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీమూర్తి రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సీపీఐ నాయకులు తేరాల సత్యనారాయణ, తాళ్లపల్లి చంద్రయ్య, మావురపు రాజు,గందం రాములు, బైరీ శ్రీనివాస్, బుర్ర రాజయ్య తదితరులు ఉన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్న సోషల్ వెల్ఫేర్ పార్ట్ టైం ఉపాధ్యాయులు.........



తెలంగాణా కెరటం :మెట్పల్లి ప్రతినిధి జులై 24: తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత తమ భవిష్యత్తు బాగుంటుందని ఆశించిన సోషల్ వెల్ఫేర్ పార్ట్ టైం ఉపాధ్యాయులకు చుక్క ఎదురయ్యింది..... అంతకు ముందు వేతనాలు కలిసి ఈ నెల వస్తాయ్ అనుకున్న వాళ్లకు నిరాశే మిగిలింది. పేరుకు మాత్రమే పార్ట్ టైం ఉద్యోగులం అని, రెగ్యులర్ ఉద్యోగుల వర్క్ పోలిస్తే అంతకు 2 రేట్లు మేమే ఎక్కువగా చేస్తున్నాం అని వాపోయారు. మళ్ళీ అదికాకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులు వస్తున్నారు ఇన్ని సంవత్సరాలు చేసిన తమకు న్యాయం జరిగేలా లేదు అని ఇప్పుడు అన్న వాళ్ళను గుర్తించాలి అని చెప్పారు......

# ఎస్సీ,ఎస్టీ సమస్యలపై కమిషన్ను కలిసి వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర యువత నాయకులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 24): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ నా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బుధవారం హైదరాబాదులోని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులను కలిసి వినతి పత్రం సమర్పించారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు అన్యాకరాంతమైన భూములను ఎవరైతే పట్టాదారులుగా ఉన్నారు. వారికి భూములను తిరిగి ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ ల భూ సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన విషయాలపై కమిషన్ సభ్యులు శంకర్ మరియు రాంబాబులతో కలసి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు చర్చించి పెండింగ్లో ఉన్న కేసులు వేగవంతం చేసి లబ్ధిదారులకు తగిన న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదివాసి సేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



తెలంగాణ కెరటం జులై 24 గూడిహత్నూర్: ఈ నెల 28వ తేదిన గూడిహత్నూర్ మండల కేంద్రంలో ఆదివాసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి సేన గూడిహత్నూర్ మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్ ఆధ్వర్యంలో బుదవారం మండలంలోని మల్కపూర్, చిన్న మల్కపూర్, గర్కంపేట్, సోమార్ పెట్, సితాగోంది, మాన్కుగూడ, మచ్చపూర్ , కోలంగూడ, తదితర గ్రామాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి విద్యార్థి సేన జిల్లా కన్వీనర్ కుంరం చత్రుఘన్, ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్, మండల ప్రధాన కార్యదర్శి ఉయిక శ్యాం రావు, ఆదివాసి రైతు సేన మండల ప్రచార కార్యదర్శి పేందోర్ రాందాస్, మడవి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ భూముల పరిహారం విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

- రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానం ఇచ్చిన కలెక్టర్.
- భూ సేకరణ కోసం రైతులు సహకరించాలని కోరారు.
- రీజనల్ రింగ్ రోడ్ లో భూములుకోల్పోతున్న రత్నాపూర్, చిన్న చింతకుంట గ్రామస్తులతో ఆర్డిఓ కార్యాలయంలో సమావేశం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 24: ఆర్ఆర్ భూముల పరిహారం విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చెప్పారు. బుధవారం నర్సాపూర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డితో కలిసి రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రత్నాపూర్, చిన్నచింతకుంట గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రత్నాపూర్ మరియు చిన్నచింతకుంట గ్రామస్తులు పరిహారం విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అలైన్మెంట్ మార్పు విషయంలొ రైతులు అడగగ అలైన్మెంట్ ఎట్టి పరిస్థితుల్లోనూ మారదని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. న్యాయమైన పరిహారం కోసం ఇప్పుడున్న మార్కెట్ రేట్ సవరించడం కోసం జిల్లా కమిటీని వేశామని దాని ద్వారా ఇప్పుడున్న మార్కెట్ రేటు సవరించడం జరుగుతుందని, దీనివల్ల రైతులకు సరైన పరిహారం లభిస్తుందని తెలిపారు భూమికి భూమి ఇవ్వాలని కోరగా చట్టంలో అటువంటి విధానం ఏదీ లేదని కాబట్టి అది సాధ్యపడదని మెరుగైన పరిహారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ, నర్సాపూర్, జగదీశ్వర్ రెడ్డి శివంపేట తాహసిల్దారులు పాల్గొన్నారు.

# చిన్నారినీ ఆశీర్వదించిన తెలంగాణ కెరటం జర్నలిస్ట్





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 24 హర మైసమ్మ సన్నిధానంలో నరేష్ కూతురు పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎంపిటిసి సవిత్రమ్మ బాలప్ప మేస్త్రి మాణిక్యప్ప వెంకట్ హనుమంతు రమేష్ పోలీస్ వికారాబాద్ తెలంగాణ కెరటం జిల్లా ఇన్చార్జి బోయిని చెన్నయ్య ముదిరాజ్ పాల్గొన్నారు...

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం,జులై 24 కొమురం భీం జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యలాయంలో బుదవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సిర్పూర్ (యు) జెడ్పిటిసి కోవా అరుణ బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మర్స్కొల సరస్వతి మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

- బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,24 : కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని బీడీ కార్మికుల పిల్లలకు 2024-2025 సంవత్సరానికి బీడీ స్కాలర్షిప్ (ఉపకార వేతనాలు) కొరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (%ూ×ఖజ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఆగస్టు 31 లోపు, ఇంటర్ డిగ్రీ ఐఐటి లేదా ఏదైనా ప్రొఫెషనల్ కోర్సులు చదివేవారు అక్టోబర్ 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు **https://scholarship.gov.in** లేదా 01206619540 హెల్ప్ లైన్ నెంబర్ హెల్ప్ డెస్క్ **ndp.gov in** కు ఈ మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు ఎన్నం రాధ, మౌలన, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సమీర్, చాందపాషా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 24 : బెజ్జంకి మండల కేంద్రంలో బుధవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనదైన ముద్ర వేసుకున్న కేటీఆర్, తండ్రికి తగ్గ తనయుడిగా, యువతకు, భావి తరాలకు ఆదర్శంగా ఉంటూ కేటీఆర్ పనితీరు, వ్యక్తిత్వం, సాధించిన విజయాలు, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక పెట్టుబడులను, కంపెనీలను తీసుకువచ్చి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని, కేటీఆర్ గారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, బండి రమేష్, ఏల శేఖర్ బాబు, దీటి బాలనర్సు, బిగుల్ల మోహన్, వంగల నరేష్, బాబూమియా, కల్లూరి రవి, దుర్గ సుదర్శన్, మామిండ్ల తిరుపతి, గణేష్, శంకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అమౌంట్ జమ గాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి.

- జిల్లాలో రుణమాఫీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది.
- సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ రైతుల సమస్యను పరిష్కరించి అర్హులకు రుణమాఫీ చేసేందుకు విశేష కృషి చేయాలి.
- జిల్లాలో 47616 రుణమాఫీ లబ్ధిదారులకు 237.50 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ.
- జిల్లాలో రుణమాఫీ అమలు తీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం.
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 24: బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో రైతు రుణ మాఫీపై జిల్లా వ్యవసాయ, లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 47,616, మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ లో భాగంగా 237.50 కోట్లు రుణం మాఫీ జరిగిందని చెప్పారు రుణమాఫీ అమౌంట్ జమ గాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో రుణమాఫీలో సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకొని ఈ పథకం పగడ్బందీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు రైతు రుణమాఫీ బృహత్తర కార్యక్రమం అని రైతుల శ్రేయస్సు కోరి రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని ఈ దిశగా ముందుకు పోవాలన్నారు తద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు . వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని చెప్పారు.ఇందులో ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే మండల లేదా జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో మిగిలిన రైతులకు రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించి త్వరలోనే రుణమాఫీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అపోహ చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి జిల్లా కోపరేటివ్ అధికారి కరుణ తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరపురాల నిత్యావసర వస్తువులు సరఫరా సమర్ధవంతంగా జరగాలి.

- వసతిగృహాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి.
- తూనికల కొలతల అధికారులు తప్పనిసరిగా వేయింగ్ మిషన్స్ తనిఖీ చేయాలి.
- జిల్లా పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: జిల్లాలో పౌరసరఫరాల నిత్యవసర వస్తువుల సరఫరా, పగడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

బుధవారం అదరపు కలెక్టర్ రెవిన్యూ చాంబర్లో జిల్లా పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పంపిణీ జరుగుతున్న పిడిఎస్ కార్డు యొక్క వివరాలు మరియు క్వాలిటీ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వసతి గృహాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని క్షేత్రస్థాయిలో సమస్యలను ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా రేషన్ షాపులో ఉన్న ప్రతి వేయింగ్ మిషన్ తనిఖీ చేసి ఎక్కడైనా తేడాలు ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ కు నాణ్యత బియ్యం డెలివరీ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లచే ప్రతినిత్యం క్వాలిటీ చెక్ చేయించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మాజీ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, షెడ్యూల్ కులాల అధికారి విజయలక్ష్మి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు మంచి చదువుతో సమాజంలో ఉత్తమ మహిళలుగా ఎదగాలి.

- నడిగొట్టు శ్రీనిధి, ఛైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి,



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24): విద్యార్థినిలు మంచి చదువుతో సమాజంలో ఉత్తమ మహిళలుగా ఎదగాలని జూనియర్ సివిల్ జడ్జి నడిగట్టు శ్రీనిధి విద్యార్థులకు సూచించారు బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ లో మండల న్యాయ సేవా అధికార సంఘం, కొల్లాపూర్ స్థానిక తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మరియు స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థినీలతో నిర్వహించిన ఈ సదస్సుకు జూనియర్ సివిల్ జడ్జ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా న్యాయమూర్తి నడిగొట్టు శ్రీనిధి మాట్లాడుతూ విద్యార్థినులు తమ యొక్క గురువులతో స్నేహభావంతో విద్యనభ్యసించవలయునని తెలిపారు. విద్యార్థినులకు స్కూల్ నుండి మంచిగా చదువుతూ తమ భవి జీవితంలో ఉత్తమ పౌరులుగా దేశానికి సేవ చేయాలని, ఇతరులకు మార్గదర్శకులుగా వెలుగొందాలని విద్యార్థినులకు ఉద్బోధించారు. బాల్య వివాహాలు చేయరాదని అట్లు చేస్తే కఠిన శిక్ష ఉంటుందని, ఆడ పిల్లలు అమాయకంగా కాకుండా ఫైర్ వలే వెలుగాలని, బంధువులు కానీ, స్నేహితులు గాని చెప్పే మంచి మాటలను మాత్రమే స్వీకరించాలని, చెడు వాటిని వదలివేయాలని తెలిపారు. ఇంగ్లీష్ ను ఉపాధ్యాయుల సహకారంతో మంచిగా నేర్చుకొని ఇంగ్లీష్ లో మంచి ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఇట్టి సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ నిరూప సదస్సు ఏర్పాటుచేసిన న్యాయమూర్తి గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు, ఇట్టి సదస్సు మా విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇట్టి సదస్సుకు హాజరైన బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు %చీ%. రామ లక్ష్మమ్మ, సీనియర్ న్యాయవాదులు వి.వి. శ్రీనివాస రావు, కే. వసంత రెడ్డి, వి. ఉపేందర్, బి. భాస్కర్ రెడ్డి, పి. బాలస్వామి, వి. మధుసూదన్ రావు, యస్. నళిని, విద్యార్థినులకు ఉపయోగపడే చట్టాల గురించి వివరించారు. స్థానిక యస్.ఐ. కే. గోపాల్ నాయక్ హాజరయ్యారు. విద్యార్థినులకు సీనియర్ న్యాయవాది భాస్కర్ రెడ్డి గారు మిమిక్రీ తో విద్యార్థినులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమ అనంతరం న్యాయమూర్తి గారు విద్యార్థినిలు వేసిన చిత్రలేఖనం లను పరిశీలించారు. ఇట్టి సదస్సుకు గురుకుల కళాశాల విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది భోగ హరికృష్ణ, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ భూమికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

### కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: శనివారం నర్సాపూర్ నియోజకవర్గం జక్కపల్లిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాల్లో నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించిన మేరకు స్థల పరిశీలనలో భాగంగా రావడం జరిగిందని చెప్పారు. నర్సాపూర్ నియోజకవర్గంలో జక్కపల్లి వద్ద ప్రభుత్వ భూమిని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డితో కలిసి తో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రభుత్వ భూమికి సంబంధించి ప్రతిపాదన సిద్ధం చేసి అందించాలని అన్నారు. బీసీ ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ అన్ని సంక్షేమ శాఖలు విద్యార్థులకు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లయితే భేద భావన అభిప్రాయం పోతుందని సౌకర్యాలు కల్పన కూడా సులభతరం అవుతాయని ప్రభుత్వ సూచన ల మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తాసిల్దార్ సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నిజాంపేట్ మండల కార్యవర్గ సమావేశం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 24: మెదక్ బిజెపినియోజక వర్గం ఇన్చార్జి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పంజ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశంలో బిజెపిబూతు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు,ప్రత్యక్షంగా పరోక్షంగా పనిచేసిన ప్రతి ఒక్కరికిపార్టీ తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి 2028 లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడులా పనిచేయాలని పార్టీ కార్యకర్తలు అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటామని ఏ కష్టమైనా ముందుంటామని విజయ్ కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఎన్నికల్లో గ్రామాలలో పోలింగ్ బూత్లలో అధిక ఓట్లు రావడానికి కృషిచేసిన ముఖ్య నాయకులకు విజయకుమార్ బిజెపి జిల్లా నాయకులతో కలిసి వారికి సన్మానం చేయడం జరిగింది.

## ఎంపిడిఓ సంజీవరావును పరమర్శించినా రాష్ట్ర కాంగ్రెష్ పార్టి నాయకులు జువ్వాడి కృష్ణరావు



తెలంగాణ కెరటం 24 జులై దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఎంపిడిఓ గా పనిచేసి బదిలిఐ కరీంనగర్ ఎంపిడిఓ గా పనిచేస్తున్న ఆకుల సంజీవరావు తండ్రి ఆకుల సాంబయ్య ఇటీవల అనరోగ్యంతో మృతి చెందగా ఎంపిడిఓ సంజీవరావు స్వగ్రామం పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం లో కర్మకార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంకు రాష్ట్ర కాంగ్రెష్ పార్టి నాయకులు దర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణరావు ఈ కర్మకార్యక్రమంకు హాజరై ఎంపిడీఓ సంజీవరావును ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి తనప్రగాడ సానుబూతి తెలిపారు ఈ పరమర్శలో కాంగ్రెష్ పార్టి నాయకులు పాల్గోన్నారు

## జుక్కల్ ఎమ్మెల్యే ఫిర్యాదుతో అక్రమ ఇసుక కాంట్రాక్టర్లపై చర్యలు: టీజీ ఎండి సీ అధికారులు





తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 24 బిచ్కుంద బీర్కూరు మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సందర్భంలో జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఫిర్యాదు మేరకు మైనింగ్ అధికారులు ఇసుక అక్రమ కళాపాల్లో పాల్గొన్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటూ సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. 1 కె ఎస్ ఆర్ కన్‌స్ట్రక్షన్ మెస్సెర్స్,(2) ఎమ్మెస్సార్ ప్రాజెక్ట్ మినరల్స్ మెసర్స్ (3) సుధాకర్ ఇన్ఫ్రాక్చర్స్ మెస్సెర్స్ (4) సాయి డాగ్స్ ఇంజనీర్స్ %ఌ% ఇన్ ఫ్రాక్చర్స్ తోపాటు పట్టాదారులైన పర్జానా బేగం అబ్దుల్ కరీం లకు సంబంధించిన ఈఎండిలు మరియు బ్యాంకు గ్యారంటీల మొత్తాన్ని టీజి ఎండీసీ అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం జప్తు చేసినట్లు వారు పేర్కొన్నారు. వీరు ఇసుక టెండర్లలో మళ్లీ పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో ఉంచామని, అలాగే ఇప్పటివరకు చేసుకున్న అగ్రిమెంట్లను కూడా రద్దు చేస్తున్నట్లు టీజీఎండి సి అధికారులు తెలిపారు. ఇసుక అక్రమంగా తరలిపోకుండా అక్రమార్కులపై స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పందించి ముందుకు రావడంతో బిచ్కుంద మరియు బీర్కూరు రైతులు, యువకులు, హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీలపై వెళ్లిన నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 24 :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి పదోన్నతి పై వెళ్లిన ఏ. సిరిల్ రావు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్ రావు, రికార్డ్ అసిస్టెంట్ లు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన సందర్భంగా, నూతనంగా ప్రభుత్వ ఉన్నత విచ్చేసి విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు కె.రాజేందర్, మహిళ ఉపాధ్యాయులు త్రివేణి, జయశ్రీ, రికార్డు అసిస్టెంట్ సైపాలి లను పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లెపాటి వేణుగోపాలరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పి .ఆర్. టి. యు. మండల మాజీ అధ్యక్షులుమగ్గిడి శంకర్, మహేష్, చంద్రశేఖర్, నరసింహస్వామి, మహిళా ఉపాధ్యాయునిరాలు రాజేశ్వరి, బోధనేతర సిబ్బంది గంగాధర్, విద్యార్థిని, విద్యార్థులు, పదోన్నతి పై బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఘనంగా స్వాగతించి, పూల మాలలు వేసి,శాలువాలు కప్పి, స్వాగతించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల వివిధ కమిటీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# "పసుపు బోర్డు లేదు" బిందు సేద్యం లేదు "

- మరోసారి రైతులను మోసం చేసిన బిజెపి ప్రభుత్వం
- ఆగ్రహంవ్యక్తం కమ్మర్ పల్లి కాంగ్రెస్ నాయకులు




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 24 : పార్లమెంట్ ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని,ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మరోసారి తెలంగాణ పసుపు రైతులని, మరియు ముఖ్యంగా నిజామాబాద్ పసుపు రైతులని, రెండవసారి గెలిచిన నిజామాబాద్ ఎంపీ, బిజెపి ప్రభుత్వం మోసం చేసింది అని కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో మహబూబ్ నగర్ సభలో ప్రధాని మోడీ స్వయంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా, బిందు సేద్యం పరికరాలురైతులకు అందిస్తామని,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అందించి రైతులను ప్రోత్సహిస్తామని, మహిళలకు ఉపాధి సైతం లభిస్తుందని హామీ ఇచ్చి, ప్రస్తుత బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం రైతులను మోసం చేయడమేనని వారు పేర్కొన్నారు. జిల్లా ఎంపీగా రెండవసారి రైతుల ఓట్లతో ఎంపీగా గెలిచిన ధర్మపురి అరవింద్ , రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు గెలిచి, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఉన్నప్పటికీ, పసుపు బోర్డు ఏర్పాటుకు, బిందు సేద్యం కు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు నిధులు మంజూరు చేయకపోవడం పట్ల రైతులు సర్వత్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీలు గుప్పించి, మళ్లీ రైతులను బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్రానికి చెందిన ఇద్దరు మంత్రులు, ఆరుగురు ఎంపీలు పసుపు బోర్డ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించాలని, లేనియెడల రైతుల పక్షాన నిలబడి ఉద్యమాలను ఉవ్వెత్తున కొనసాగిస్తామని కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కనీసం ఇప్పటివరకుపసుపు బోర్డు ఎక్కడఏర్పాటు చేస్తామని ప్రకటన చేయలేదు,దీన్ని బట్టి చూస్తే పసుపు బోర్డు మాట మోసపూరితమైన వాగ్దానం అని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నారని,రెండవసారి మోసపూరిత వాగ్దానం చేసి గెలిచిన ధర్మపురి అరవింద్ రాజీనామా చేసిరైతులకు క్షమాపణ చెప్పి,రైతులతో కలిసి ఉద్యమంలో పాల్గొని పసుపు బోర్డు తీసుకురావాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో నిరసన తెలిపి నిన్ను నిలధిస్తాం అని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్, కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తక్కురి దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకేట బుచ్చన్న, పాలెపు నరసయ్య, ఉట్నూరు ప్రదీప్, సుంకేట్ శ్రీనివాస్, కొమ్ముల రాజేందర్, సింగిడిరెడ్డి శేఖర్, జగదీష్, రేవతి గంగాధర్, మోహన్ నాయక్, వేముల గంగారెడ్డి, తెడ్డు రమేష్, నల్ల గణేష్, పూజారి శేఖర్, రవీందర్, ఆనంద్, నరేందర్, పాష, గణేష్, బోనగిరి లక్ష్మణ్ ,మణికంత, పలువురు కాంగ్రెస్ నాయకులు సమావేశంలో మాట్లాడారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 24 : ఆషాడ మాసంలో బెజ్జంకి మండల కేంద్రంలోని రజక కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలకు బోనాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు భక్తి శ్రద్దలతో బోనమెత్తుకొని, డప్పు చప్పుళ్లతో, శివ సత్తుల పూనకాలతో, బైండ్ల వారి ఆట పాటలతో ఆలయ ఆవరణకు చేరుకొని దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలిసి వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మ వార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దలు, సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి



తెలంగాణ కెరటం, జూలై 24, మందమర్రి కాంటాక్ట్ కార్మికులు గతంలో 18 రోజుల సమ్మె భాగంగా ఏ ఐ టి యు సి సీతారామయ్య సీతా ఆధ్వర్యంలో జరిగిన ఒప్పందం మేరకు 30 లక్షలు ప్రమాద బీమా హెచ్ డి ఎఫ్ సి అకౌంట్ ద్వారా ఇస్తామని ఒప్పుకోవడం జరిగిందని అదేవిధంగా ఈ ఎస్ ఐ ఆస్పత్రిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరి ఖాతాలో సిఎంపిఎఫ్ జమ అయ్యేలా చూస్తామన్నారు కాంటాక్ట్ కార్మికుల సంక్షేమం చూస్తామని అన్నారు ఇదే విధంగా కాంటాక్ట్ కార్మికులు చేస్తున్న పనిని బట్టి స్కిల్డ్ అండ్ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని మందమరి బ్రాంచ్ అధ్యక్షుడు జెట్టి మల్లయ్య అన్నారు ఇదే కాకుండా ఎస్ ఎం టి సి కాంటాక్ట్ కార్మికులు ల్యాండ్ లూజర్స్ కే కాకుండా బయట వాళ్లను కేటాయించి రెండు లక్షలు తీసుకుంటూ కార్మికులకు పసిఫిక్ నైట్ షిఫ్ట్ ఇస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇలా చేయడం సరైనది కాదని తక్షణమే 3 చిట్టి లలో వేయాలని డిమాండ్ చేశారు. ఇందులో ముఖ్య అతిథులు బ్రాంచ్ అధ్యక్షులు చలివేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ సెక్రెటరీ వెల్లి ప్రభాకర్ అసిస్టెంట్ సెక్రటరీ గోలేటి రాజకుమార్ ఏఐటీయూసీ కేకే ఓ సి ఫిట్ సెక్రెటరీ రాజేష్ యాదవ్ కిషన్ సాగర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ మండల కార్యాలయం మధ్య వర్షపు నీటి గుంత

- ప్రమాదాలకు నీలయంగా మారిన
- దృష్టి సారించని వివిధ శాఖల అధికారులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 24 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కార్యాలయాల మధ్య గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న చిరుజల్లుల వర్షాలకు ఐ.కె.పి, ఈ.జీ.ఎస్. కార్యాలయం ముందు, మండల పరిషత్ సమావేశం హాలు ముందు, పౌర సరఫరాల గిడ్డంగి వెనుక, గుంతల ఉన్న ప్రాంతంలో నీటి నిలువ నిలిచి ఉండడంతో కార్యాలయాలకు వచ్చే ఉపాధి హామీ కూలీలు, ఐకెపి కార్యాలయానికి వచ్చే స్వయం సహాయక గ్రూపు మహిళలు, ఐ.కె.పి. సీ.సీ.లు, ఐకెపి వి.వో. లు, సి.ఏ.లు, ఈజిఎస్ కార్యాలయానికి వచ్చే ఫీల్డ్ అసిస్టెంట్లు , పౌర సరఫరాల గిడ్డంగి హామాలీలు నిత్యం, కార్యాలయాలకు వచ్చే అధికారులు, సైతంవర్షపు నీటి తో నిలిచిన నీటి గుంత ప్రమాదకరంగా నిలిచిందని వాపోతున్నారు. ఇటీవల నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడం పలు పథకాలు అమలు చేయడం పట్ల వచ్చి పోయే లబ్ధిదారులకు సైతం ఈ వర్షపు నీటి గుంత ప్రమాదకరంగా మారిందని వాపోతున్నారు. కార్యాలయాల చుట్టూ, మండల పరిషత్ సమావేశం హాలు సీసీతో నిర్మించడం వల్ల పాకూరు పట్టి ఎక్కడ జారిపడతామని అధికారులు సైతం జంకుతున్నారు. వర్షం నీటితో గుంత నీటి నిలిచి ఉండడంవల్ల దోమలు పెరిగి అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కార్యాలయాలకు వచ్చే లబ్ధిదారులు వాపోతున్నారు. పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధం పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, రోగాల బారిన గురి కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని నూతన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు సైతం పదేపదే చెబుతున్నప్పటికీ, పక్కనే నిత్యం సంచరించే మండల కార్యాలయాల మధ్య గల వర్షం నీటి గుంతపై చర్యలు చేపట్టకపోవడం అధికారులకు అభివృద్ధి పట్ల, సంక్షేమ పథకాల అమలుపట్ల, ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో, విధులు ఏ. మేరకు నిర్వహిస్తున్నారో ఈ వర్షం నీటి గుంత నిదర్శనంగా అధికారుల పని తీరుకు నిలిచింది. ఏది ఏమైనా ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వర్షపు నీటితో కార్యాలయం మధ్య నీటి గుంతల మారిన ప్రాంతంలో మొరం పోయించి చదును చేయించాలని, కార్యాల చుట్టూ గల సి.సి. ల తో నిర్మించిన ప్రాంతంలో పాకూరును తొలగించి ప్రమాదాల జరగకుండా చర్యలు చేపట్టాలని పలు కార్యాలయాలకు వచ్చే లబ్ధిదారులు సైతం కోరుతున్నారు. మండల కార్యాలయం వద్ద ఈ విధంగా ఉంటే ఇక గ్రామాలలో పరిస్థితి ఏ విధంగా ఉందో, మండల అధికారుల విధుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందని మండలకార్యాలయాలకు వచ్చి పోయే లబ్ధిదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్న, వర్షపు నీటితో గుంతల మారిన ప్రాంతాన్ని మొరం పోయించి మరమ్మత్తు చేయించాలని, సీసీ పై పట్టిన పాకురు ను తొలగింప చేయాలని, కార్యాలయాలకు వచ్చే లబ్ధి దారులకు ప్రమాదాలు జరగకుండా వెంటనే చర్యలు చేపట్టి బాగు చేయాలని కోరుతున్నారు.

## జంతు జనన నియంత్రణపై మున్సిపల్ లో సమావేశం

- పట్టణంలో 5000 పైగా వీధి కుక్కలులి
- మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారనిలి
- సమావేశంలో పాల్గొన్న బల్దియా అధికారులు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నంబర్ 315 ప్రకారం జంతు జనన నియంత్రణ మరియు నిర్వహణ జరపాలన్న ఆదేశాల ప్రకారం నేడు చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు ,కమిషనర్ ప్రసన్న రాణి ,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రకారం నేడు ఏనిమల్ వెల్ఫేర్ అధికారి, ఏడి ,మున్సిపల్ అధికారులతో కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు సిద్దిపేట పట్టణంలో వీధి కుక్కల జనన నియంత్రణ కొరకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని 2021 లో ప్రారంభించినప్పటి నుండి 3000 పైగా కుక్కలకు జనన నియంత్రణ ఆపరేషన్ చేయటం జరిగిందని , ప్రస్తుతం మొత్తం పట్టణంలో 5000 పైగా వీధి కుక్కలు ఉన్నట్లుగా గుర్తించటం జరిగిందని ఇంకా దాదాపుగా 2000 కుక్కలకు జనన నియంత్రణ ఆపరేషన్ చేయాల్సి ఉందన్నారు. మరో వారం రోజుల్లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని తిరిగి వాడుకలోకి తీసుకువస్తామన్నారు. నివాస గృహాలలో సైతం కుక్కలను పెంచుకునే వారు వాటిని బయటకు వదలొద్దని, ఇంట్లో పెంపుడు కుక్కలుగా గుర్తించుటకై తప్పనిసరిగా వాటికి మెడలో బెల్ట్ వేయాలని అలా కాకుండా బయట వదిలినట్లైతే అవి ప్రజలపై మరియు వాహన దారులపైన దాడి చేసే ప్రమాదం ఉందని కావునా ఎవరైనా అలా బయట వదిలినట్లైతే వారిపై చర్యలు సైతం తప్పవన్నారు. వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగిందని కావున వాటి జనన నియంత్రణ కొరకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రజలకు సైతం అన్నం,తిను బండారాలు మరియు చికెన్ వేస్ట్ వంటివి బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా ఉండుటకై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వీధి కుక్కలతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది కూడా అవగాహన కల్పిస్తామన్నారు. పట్టణ ప్రజలు సైతం అనుమానస్పదంగా అనిపిస్తున్న వీధి కుక్కలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రేరణ పాండ(డి ఈ),శ్రీనివాస్ (ఎనిమల్ వెల్ఫేర్ అధికారి),అసిస్టెంట్ డైరెక్టర్ ఎనిమల్ డిపార్ట్మెంట్,యాదగిరి(ఏ ఈ),సతీష్,వనిత,మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్ లు ),సాయి కృష్ణ (పి ఎం సి) కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులతో వినూత్న కార్యక్రమం



తెలంగాణ కెరటం, జూలై 24, మందమర్రి మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక టోల్గేట్ వద్ద మందమర్రి ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు, మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలు పాటించని వాహనదారులను గుర్తించి వారితో సామాజిక బాధ్యతగా, వాహనదారులకు ఫ్ల కార్డులతో ఇతర వాహనదారులకు అవగాహన వచ్చే విధంగా కార్యక్రమం నిర్వహించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net